The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండపత్రి

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)


ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడు

సం॥చందారా ౬-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) MONDAY 17-12-1934	

105495

సంపుటము ౬ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ మార్గశిర శు॥ ౧౧ సోమవారము ౧౩-౩

ప్రైమాఫోన్ పోర్టబుల్



అందమైన క్యాబినెట్టులో తయారు చేయబడినవి. దృఢమైన నిర్మాణము చక్కనిడిజైనులు. అనేకరంగుల లో బాగుగా పాలిషు చేయబడినవి. శాస్త్ర ప్రయుక్తముగా తయారుచేయబడినవి, స్విస్‌రకము. స్టీల్ మోటారులు అమర్చబడియున్నవి. బాల్ బేరింగులు స్ప్రింగు పెట్టెలో నున్నవి. S ప్లేయిలుటోన్ ఆరమ్సు కలిగి విస్పష్టమై మనోహరమైన శబ్దమును పుట్టించును. ఇవిఅన్నియు కలిగియుండి. ప్రైమాఫోనులు ప్రపంచమునందలి గొప్పరకము ఫోనులకు సమానముగా నుండును.

హిందూదేశమున నిది కర్త ౧౫ సం॥లనుండి వాడబడుచున్నవి ప్రైమాఫోనులు బాగుగా పనిచేయుచు సార్థకనామముగలవై యున్నవి మంచిరకము ఫోనులలో బాగుగా పనిచేయు ననుటకు ప్రైమాఫోనులకు కలిగిన విఖ్యాతియే ప్రబల నిదర్శనముగా నుండగలదు.

మాడల్ నెం. ౧౪౦ డబుల్ స్ప్రింగ్ రు ౬౦
మాడల్ నెం ౧౫౫ డబుల్ స్ప్రింగ్ రు. ౭౦
మాడల్ నెం. ౧౬౦ డబుల్ స్ప్రింగ్ రు. ౮౦
మాడల్ నెం. ౧౭౦ డబుల్ స్ప్రింగ్ రు. ౧౧౫
మాడల్ నెం. ౧౭౫ ట్రిబుల్ స్ప్రింగ్ రు ౧౫౦

ఇతరరకము ఫోనులనుకొనుటకు ముందుగా సమీపముననగల మీ గ్రామాఫోను డీలరువద్దకువెళ్లి ప్రైమాఫోనులను చూడుడు. యితర ఫోనులకంటె యివియే శ్రేష్ఠతరమైనవని అపుడుమీరు గ్రహింపగలుగుదురు.

ఇండియాలో ఏరైల్వే స్టేషనుకైనను ఉచితముగా డెలివరీ చేయబడును.
హోల్ డిస్ట్రిబ్యూటర్లు:

బొంబేఫోనో అండ్ జనరల్ ఏజెన్సీ.

టెలిగ్రాం: "Primaphone" ౫౧౮-౫౦-౨౨. కాల్బాదేవిరోడ్. బొంబాయి.



మురికి చర్మమా?
నీకు కావలసినది

క్యాస్టోఫిన్

మురికితోలు. నిస్సత్తువకండ్లు మలబద్ధకమును సూచించును. ఈ పాడు స్థితినుండి క్రొత్తవిధమున తప్పించుకొనుము — ఒక క్యాస్టోఫిన బిళ్లను భుజించుకొనుము. నెమ్మదిగా, సుఖముగా పనిచేయును. మురికి పదార్థముల నావల త్రోసివేయు భాగములకు బలమునిచ్చును.

క్యాస్టోఫిన్
అమృతపు చాకొలెట్లు
క్యాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగు కంపెని
పోస్టుబాక్సు నెం. ౩౩ కరాచి.

Dr. M.V. NAID
TH

SE

ఎత్తుపుల, మందమైనకను
టీగా బాగుచేయబడును
ధరలకు అమర్చబడును
నమయులచే ...
డాక్టరు ...
కార్ ...
... వార్య ...

ఈ అందమైన గ ...



లమాత్రమే. మంచిరక
ట్టర్లు గోల్డునిబ్బుతో
యున్నది. ఒక అందమైన
రమున్నది, ౧౫౦ అడుగు
లైటున్నది. ప్రతిగడియా
ప్యాకింగు, టపాఖర్చు
దిఅ మిరక
౧౧౨౧౩ కలకత్తా.

గోలకొం

ఒక

కనిష్ఠము ఉ
వారు కావలెను
కొనుడు. జీతము
యుండును.

స్థానిక వార్తలు

వకీళ్ళసంఘపు యెన్నికలు

నగరములోని వకీళ్ళసంఘపు ఎన్నికలు హైకోర్టుమందిరమున ౯ బహమనుతారీఖున ౧౨౮౪ ఫసలీకొరకు జరిగినవి. అధ్యక్షుడుగా, ఆక్బర్‌ఉల్లీ నవాజ్‌ బారిస్టరు, ఉపాధ్యక్షుడు పండిత ఆంబాదాసురావుగారు, కార్యదర్శులలో నొకరు. మౌ. అబ్దుల్ రహిమానుగారు రెండవవారు రాయ్‌మదనమోహనలాలుగారు ఎన్నికలైన తరువాత మంచివిందు చేసెను.

మోటారు అలవెన్సు

ఉస్మానియావిద్యాలయమునకై క్రొత్తగ నియోగింపబడిన మెకన్జీగారికి నెలకు ౧౦౦ రు. లు మోటారుఅలవెన్సు ప్రభుత్వమువారు మంజూరుచేసిరి

నాయబునాజము పోలీసు

యీయుద్యోగముపైన తాత్కాలికముగానున్న అయ్యంగారుగారిని ప్రభుత్వమువారు స్థిరపరచిరి [ముస్తకిలు చేసిరి]

కనాజము

బీదుజిల్లాలో ... నాజముకొక అధికనాజము ఒకరు అవసరమునకొరకైయ ... ఉద్యోగము తగ్గింపబడినదని వినికిడి

విశ్వభారతికి ప్రభువుగారిదానము

రవీంద్రనాథటాగోరిగారి విశ్వభారతికి ఇస్లామిక్‌ప్రొఫెసరునుండుటకై సంవత్సరనిర్మాణమునకుగాను ౧౫ వేల రూపాయలను ఘన ప్రభువుగారు దయచేసిరి.

సంగీతసంఘసమావేశము

వీరి వార్షికసమావేశము వివేకవర్ధినీ ... జరుపబడుచున్నది. "సంగీతప్రభోధనము" "లలితకళలవ్యాపనము" మున్నగువిషయములగూర్చి ఉపన్యాసములు ఇవ్వబడును ఇవి మరాఠీ భాషయందు చేయబడుచున్నవి.

హత్యానేరము—జారీవిచారణ

డా. నవాబ్ బాజర్‌యార్‌జంగుగారియొక్కటు ఫోటము సింగుయొక్క హత్యానేరము జూరీ [పంచాయతీదారుల] సహాయముతో విచారింపబడుచున్నది.

విఖ్యాత లలితకళావిదుడు

అర్నెస్టు బి. గాల్బ్రెయిత అను విఖ్యాతకళాకోవిదుడు మననగరమునకు వచ్చుచున్నారు వీరిప్పుడు హిందూదేశములో సంచారముచేయుచున్నారు.

సనాతనధర్మసంఘము

౧౧ బహమను ... నాడు వీరివారి కోత్సవము వివేకవర్ధనిలో జరిగినది ... పండిత ... శర్మాచారిగారు గణపతినిగూర్చి ఉపన్యసించిరి.

కీమియుద్ధము

బ్రిటిషువారి ... గ్లీసుయుద్ధమునకై ఏర్పాటులుచేయుటకుగాను ... ము నల్లుద్దున్నకు పంపబడి అన్లా తిరిగి వచ్చినది

దేవాలయభూమి ఆక్రమించుట

గౌలిగూడెములోని మహాకాళి దేవాలయపుభూమిని ఆక్రమించిన యొకనినిగూర్చి ఉమూరెముజమాలి (మతశాఖ) కార్యాలయములో దరఖాస్తుపేసుఅయినది. యీదేవాలయ సంబంధమైనఆస్తిని కఛ్ఛేరిజస్టరులో చేర్చుకొనుటకై కొరవాయికూడ జరుగుచున్నదట

ద్రవ్యాపహరణము

కరోడ్గిరి కార్యాలయములోని ఉద్యోగియగు రహమాన్‌షరీపు ద్రవ్యముపహరించి ఫరారిదిత్తగించినాడట! పోలీసువారు శోధించుచున్నారు.

ప్రత్యేక ఉపసంఘము

మహమ్మదీయుల వివాహసంస్కరణముగూర్చి మౌ. ఖలీలుజమానుబారిస్టరుగారు శాసననిర్మాణసభలో ప్రవేశపెట్టిన చిత్తుశాసనము నాలోచించుటకై ౭ సభ్యుల కమిటీయొకటి ఏర్పరుపబడినది.

యువరాజుగారు

వీరు ఇటీవల సతీసుతసహితముగా కామారెడ్డి వెళ్లియుండిరి. స్థానిక పాఠశాలాభవనమున స్వాగతమొసగబడెను. శ్రీవారు ౧౦౦ రూపాయలు విద్యార్థులకొరకుదయచేసిరి. సుమారు ౨౧ మంది విద్యార్థులను నిజామాబాదుకు తీసికొనివెళ్ళి అచ్చటిఫ్యాక్టరీలు మొదలైనవి చూపింపబడినవి.

ది. బ. అరవముదుఅయ్యంగారు ఎం. బి. ఇ.

వీరు గద్వాలవెళ్ళియుండిరి. త్వరలోనే రాగలరని తెలియుచున్నది.

దౌరా

బందోబస్తు నాయబునాజముగారగు మౌ గౌసు మొహియుద్దీనుసాహెబు గారు బందోబస్తుత్రయివర్షోళ్ళను ధారాళ్ళ ప్రకటించుటకై వెళ్లినారు.

పురపాలక సంఘము

౧౨ బహమను నాడు సభసమావేశమైనది. పురోద్యానమును పురపాలకసంఘము స్వాధీనమునకు మార్చవలసినదని శ్రీయుత పింగిలి వెంకటరామారెడ్డిగారుచేసిన ఉపపాదనమును సర్కారు పక్షమువారు నిరాకరించిరని ప్రకటింపబడినది.

శాసనమున సవరణ

పురపాలకసంఘపు శాసనములో సవరణచేయవలయునని నవాబ్ బహద్దరుయార్‌జంగు బహద్దరుగారుచేసిన ప్రతిపాదనముపై చర్చజరిగినది రాజావెంకటరామారెడ్డి బహద్దరుగారును పేటుపన్నాలాలుగారును ఇప్పుడేమార్పులు అనవసరమని అభిప్రాయపడిరి. ప్రతిపాదింపబడిన సవరణలనుగూర్చి ఆలోచించుటకు ఉపసంఘమొకటి ఏర్పరుపవలయునని తీర్మానింపబడినది.

శరణప్ప మొకద్దమ

శరణప్ప మొదలగువారిపైన కొర్యానేరము ఆరోపింపబడి జరిగినవిచారణ పూర్తయినది. గుల్బర్గా సెషనుజడ్జిగారు ౭ బహమను నాడు తీర్పుచెప్పిరి. దీనిలో శరణప్ప, హానీఫ్ ఖాన్ అను యిద్దరునిందితులు నిర్దోషులని విడుదలచేయబడిరి. మిగిలిన ౧౪ నిందితులను ఒక్కొక్కరికి మూడుసంవత్సరముల కఠినశిక్ష విధింపబడినది. ఇప్పుడీమొకద్దమా హైకోర్టునకు అపీలుకొరకు వెళ్లినది.

ముల్కీ సదాఖతునామా

దామోదరముపిళ్లైయను ఆగాపూరునివాసి శాపురసు ముల్కీయని తప్పుసాక్ష్యము యిచ్చినందుకుగాను సాక్షిపై రఘుద్దీనుపైన ఫౌజ్దారిన్యాయస్థానము (నగరము) లో విచారణ జరుగుచున్నది.

నీటిపన్ను హెచ్చించుట

గుల్బర్గాలో నల్లాలపైన నీటిపన్ను మ్యునిసిపాలిటీ రెండంతలెక్కువ హెచ్చింపబడినదనియు, దేవాలయములు మసీదులు మొదలగు ధర్మసంస్థలపైనకూడ పన్నులు కట్టెరనియు ఈవిషయమున నగరవాసులు పండిత శివరావుగారి అధ్యక్షతతో ఆక్షేపణసభ సమావేశపరచిరనియు తెలిసినది.

ప్రకృతిశాస్త్ర మహాసభ

"సైన్సు ... " అనుసభ కలకత్తాలో జనవరిలో జరుగును అందుకై ఉస్మానియా విశ్వవిద్యాలయమునుండి నలుగురుప్రొఫెసరులు పంపబడెదరట.

నిజాంరాష్ట్రపు వృక్షపరిశ్రమ

ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రొఫెసరు మౌ. సయీదుద్దీనుగారును, డిమాన్స్ట్రేటరు మౌ. అబ్దుస్సలాముగారును ఈకార్యమునకై వరంగలుజిల్లాలోని "ములుగు"నకు వెళ్లినారనియు, పాఖాల, ములుగులలోని వృక్షపరిశోధనకై ఎంతోకాలముపట్టుననియు, ఈకార్యమార్థిక, వైద్యశాస్త్రసంబంధికముగా లాభప్రదము కాగలదనియు తెలియుచున్నది.

మీరు మొహల్లా (వీధినాయకుల) సభ

౧౧ బహమను నాడు వీరుసభలో సమావేశమైరి. చేసిన తీర్మానములివి.

౧. నవాబు రహమతుయార్జంగుబహద్దరు కొత్వాలుగారిని పురపాలకసంఘముయొక్క స్థాయిసంఘమున ఏర్పరచినందుకువారి కభివందనము.

౨. ఏడుగురు మీరు మొహల్లాలు పురపాలకసంఘమున సభాసదులుగా ఎన్నుకొనబడినారు వారికి అభివందనములు.

౩. పురాభివృద్ధి (ఇంప్రూవుమెంటు) సంఘమువారు పేదవారల యిండ్లు తీసికొనినపుడు వారికియిండ్లు పోవుచున్నవనియు, వారికిస్థలము చూపించినగాని యిల్లుపోగొట్టుకొనినలోపము తీరదనియు, అట్టివారికి శ్రమకలుగుచున్నదికనుక ఆరాయఘుబల్దావారు వారికష్టముల తొలగించవలయుననియు తీర్మానింపబడినది.

సైనికశాఖా సంస్కరణము

మనసైన్యమున సంస్కరణములు జరుగుచున్నవి. యీసందర్భమున శి. మ. గౌహారలిఖాన్ గారు తర్ఫియతు పొందుటకు ఇంగ్లండుకిపోవుచున్నారు.

దత్తాత్రేయజయంతి

ఈయుత్సవము మార్గశిర శు॥ ౭ నుండి ఆరంభమైనది. పౌర్ణమినాడు పూర్తియగును.

ప్రదర్శనశాల

మనప్రదర్శనశాల మహా ఘ.న.ప్రభువుగారు కట్టెపనులను అనుగ్రహించియున్నారు.

నల్లగొండ జిల్లాలోని రైతుల మొర

వీరు సంఘజ్ఞాపనములను సర్కారువారికి పంపుకొనినారు. వానిలో ముఖ్యప్రార్థనలు ౧ ఒకకమీషను ఏర్పరచి రైతుల దారిద్ర్యమును ఋణగ్రస్తతను విచారణ చేయవలెను. ౨ డివిజనులో హెచ్చించబడిన మాల్గుజారిపన్నులు తీసివేయవలెను. ౩ ఖుష్కీలోను తరీలోను మామూలుకంటెపన్నులు తగ్గించవలెను ౪. వ్యవసాయము బాగుగాజరుగుటకై ఇకముందు జలాధారములు బాగుచేయించవలెను. బావులను సర్కారువారు మరమ్మతుచేయునంతవరకు వాటికిందిభూములపైన ఖుష్కీధారాయే తీసికొనవలయును.

శైలములు
నంజనగూడు పండ్లపొడి
జీవసుధ మహాసౌభాగ్యమంత్రి బృహస్పాత్రశ
డిపో: యజ్ఞయ్యగారిమేడ [ప్రాకుంచుకొనువారు] హైదరాబాదు, సికిందరాబాదు, హనుమకొండలలో గలరు

నిజాంరాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

కార్యక్రమము శాంతముగా జరిగియుట

[illegible] ప్రశంసనీయమైన సహాయభావము

(మా ప్రత్యేక విలేఖరి)

ఖమ్మం ౯—౩—౧౯౩౪

మాకేంద్రకాలము ప్రభుత్వానుమతికై నిలిచిపోయి యుండిన నిజాంరాష్ట్రతృతీయాంధ్రమహాసభ జరుపుటకు ప్రభుత్వానుమతిలభించుటచే ఖమ్మంమెట్టులో సమావేశమగుటకు వీలయ్యెను. సమావేశము ౯—౩—౧౯౩౪ నాడు ప్రారంభము కావలసియుండెను. అంతకుపూర్వమే వివిధస్థలములనుండి ప్రతినిధులు విచ్చేయుచుండిరి. [illegible] మాడపాటి హనుమంతరావుగారును, శ్రీయుత ప్రతాపరెడ్డిగారును [illegible] హైదరాబాదునుండి [illegible] ఖమ్మము చేరిరి.

పోలీసువారి విఫలప్రయత్నము

[illegible] ఖమ్మము పోలీసు [illegible] ప్రయత్నించిరి. [illegible] పోలీసువారు [illegible] అధికారి కృతజ్ఞతా [illegible].

సాయంకాలము ౫ు గంటలకు మహాసభాస్థలము [illegible] జనము [illegible] సాయంకాలము ౬గం. ౧౫ని.లకు ప్రారంభము కావలసినది ౬గం.౩౦ని. లకు ప్రారంభము కాలేదు [illegible] మహావైభవముగ [illegible] జరిగెను.

మహాసభా ప్రారంభము

మహాసభా కార్యక్రమము దాదాపు ౭ు గంటలకు ప్రారంభమగునప్పటికి [illegible] సందడిగ నుండెను. [illegible] జనము వచ్చియుండిరి. [illegible]

మహాసభ [illegible] "[illegible]" [illegible] ప్రారంభమయ్యెను. [illegible] శ్రీ [illegible] అధ్యక్ష [illegible]

ఆటుపిమ్మట [illegible] ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత [illegible] రాయ్ [illegible] కార్యక్రమ [illegible] [illegible]

అంతట అధ్యక్షులను [illegible] శ్రీయుత [illegible] వెంకటరామారావుగారు [illegible] తెలంగాణ [illegible] ద్వితీయాంధ్రమహాసభ [illegible] శ్రీయుత వెంకటరంగారావుగారు [illegible]

ఇట్లు అధ్యక్షుని [illegible] కరతాళధ్వనుల [illegible] ఉపన్యాసము [illegible].

[సంపూర్ణమైన అధ్యక్షోపన్యాసము గతసంచికలో ప్రకటింపబడినది]

హాంగ్ సమస్యలతో [illegible] ప్రశంసించువక్తలు సభలో ఆహ్లాదపూరితమైన కరతాళధ్వనులు చెలరేగెను. సభలో నుండిన ఒకరిద్దరు పఠానులలో [illegible] కలవరము [illegible] ఉన్నది. [illegible] "[illegible]" అను మాటలు వినబడినవి. స్త్రీ [illegible] .... [illegible] కరతాళధ్వనులు మరల మ్రోగెను.

అధ్యక్షోపన్యాసము రాత్రి ౧౦౪ గంటలకు కరతాళధ్వనులమధ్య పూర్తియైనపిమ్మట శ్రీ [illegible] గారి చేసభ సమాప్తి నొందెను. [illegible] రాష్ట్రము వివిధములైన [illegible] వచ్చినవారు [illegible] వారిలో [illegible] హైదరు [illegible] బహద్దరు [illegible] వెంకటరామారెడ్డి [illegible] పర్షుభాయి [illegible] గారును, [illegible] గారును, [illegible] రామారెడ్డి గారును, [illegible] అరవముదయ్యంగారును, పాండురంగ జోషిగారును, రామచంద్రరావుగారును, [illegible] కృష్ణారావు గారును [illegible] ఉండిరి. [illegible] ఆరోగ్యకరమైన [illegible]

[illegible] తప్పక [illegible] జరిగినది [illegible] అర్థము [illegible] జరిగెను.

అంత రాత్రి [illegible] కార్యక్రమ [illegible] ప్రతిపాదించిరి. [illegible] తీర్మానములు [illegible].

విషయ [illegible]

[illegible]

పాలిసీలు హాలీనా నెలలో నివ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హామీలో జబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభము [illegible] కమైన సరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన [illegible] యింకను మెన్నియో లాభములు గలవు. వివ[రములకు] వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూ[రెన్సు]
కంపెనీలిమిటెడ్ (మదరాసు)
బ్రాంచి:— హనుమకొండ (దక్కను)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజరు
c/o గోలకొండ పత్రిక

—చురుకైన ఏజంట్లు కావలెను.—

గోలకొండ పత్రిక
శ్రీ భావనామ సం॥ మార్గశిర శు॥ ౧౨
సోమవారము

యుక్తిగల సూచన

ఖమ్మములో సమావేశమై మూడురోజులు, మొత్తము మీద, శాంతముగా జరిగిన రాష్ట్రీయ ద్వితీయాంధ్రమహాసభను ముగించుచు అధ్యక్షులగు శ్రీయుత పులిజాల వేంకటరంగారావు గారు మంచి ప్రజ్ఞాకూడుకొన్నట్టియు, ఉత్సాహమునుపురికొల్పునట్టియు విమర్శభరితమైనట్టియు ఉపన్యాసము. నొనంగిరి మహాసభా ప్రారంభమున ఒసగబడిన ఉపన్యాసమునకంటె ఈఉపసంహారోపన్యాసము చుట్టుప్రక్కల పరిస్థితులను చక్కగా గ్రహించి చేయబడినట్లు కనబడగలదు. సూచనగా యీయుపన్యాసము యిచటి కొన్ని ప్రత్యేకపరిస్థితులను తెల్పుచుండుటచే దీని ప్రాముఖ్యము యెక్కువగా నుండగలదు.

వారి మొదటిసూచన నిజాంరాష్ట్రాంధ్రోద్యమవ్యాప్తికి మార్గములను వివరించనది మన ఆంధ్రోద్యమము యింకను బాల్యదశలోనేయున్నదనవలెను ఈయుద్యమము స్వతంత్రమై, ధైర్యముతో దిగ్విజయయాత్రచేయగల స్థితికి యింకను రాలేదు ఇతర రాష్ట్రములలో ప్రజాహితోద్యమములకు [illegible] రాష్ట్రములోనుండునంత ఆటంకము లేవని [illegible] విషయమే ప్రజాహితోద్యమముల స్వ[illegible] ప్రచారము, మహాసభలు, ఉపన్యాసము[illegible] ఉపన్యాసములు సభలు, ఉత్సవములు[illegible] చుటకు మనప్రభుత్వమువారి అనుమతి[illegible] దొరికినతర్వాత కూడ [illegible] చుచు జరుపుకొనవలసి యుండు[illegible]

[illegible] ఉద్యమము యీరాష్ట్రమందలి ఆంధ్ర [illegible] ప్రతిదూరగ్రామములోను నెలకొని ప్ర[illegible] బలమును పొందగల్గిననాటికి గాని పై [illegible] యను నశించజాలదు అందువలన మొదట ఆంధ్రమహాసభకు అనుబంధములుగా జిల్లాసంఘములు, తాలూకా సంఘములు, గ్రామసంఘములును యేర్పరుపబడి కేంద్రసంఘమునకు బలమును చేకూర్చవలసియున్నది ఈసంఘములు పత్రికద్వారాను, యితరవిధములను ఆంధ్రులఅవసరములను ప్రభుత్వమువారికి నివేదించుకొనుచు ప్రజాభిమానమును చూఱకొనవలయునని[illegible]

ఇంకొక సూచన ప్రభుత్వము ప్రజలసేవ జేయు[illegible] యున్నదని ప్రజలుగ్రహించునట్లుచేయుట, ఈఉపన్యాసభాగము అనేకవిధములవిమర్శలనడుము నిలుచుచుండు గ్రామజనులకు ఉత్సాహజనకముగ నుండగలదు. మనప్రభుత్వ ప్రధానామాత్యవర్యులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరు[illegible] వారొకప్పుడు నల్లగొండకు పోయియుండినప్పుడు [illegible] తుల వినతిపత్రమునకు ప్రత్యుత్తరమిచ్చినప్పుడు కూడ యిదే అభిప్రాయమును వెల్లడించి[illegible] కావుట్టి యిపుడు శ్రీయుత [illegible] గారు ఉద్యోగులకు ఆశ్చర్యము కలగించరాదు రైతులు మొదలగు జనులందరు ప్రభుత్వమునందలి వివిధశాఖలు తమసేవ జేయుటకేనని గ్రహించి చేయునదేమి' తమకేమైనను కష్టనిష్ఠురములున్నచో వాటిని ప్రభుత్వమువారికి దెలుపుకొని ప్రతిఫలము లభించునంతవరకు పట్టువిడువరాదు. విజ్ఞప్తులద్వారాను, పట్టుబట్టి అనుమతిపొందిన సభలద్వారాను, పత్రికలద్వారాను ప్రభుత్వమువారికి తమతమ కష్టములు, అసౌకర్యములు, అవసరములు, ఫలానివని మనస్సుకుపట్టునట్లుచేయునంతవరకు విసుగు లేకుండ పనిచేయునపుడే మనకుజయముసాధ్యము భయపడుచు, మనము ప్రభుత్వమువారిని ఏమడిగిన యేమగునోయని ఉపేక్షించునంత కాలము ప్రయోజనము ఉండదు. ప్రభుత్వమునందలి వివిధశాఖలద్వారా ప్రజలు తమతమ అవసరములను దీర్చుకొనుటకు హక్కుగలిగియుండ, ఆ అవసరములను తెలియజేసికొనుటకు భయమేల? మహారాజాబహాదర్ గారు ప్రధానమంత్రివరేణ్యులుగ నిట్టి అభయమిచ్చినతర్వాతగూడ సంశయించుటకేమి అవకాశము. ప్రభుత్వాధికారులును, ఉద్యోగులును, తాము ప్రజలయోగక్షేమములను సమకూర్చుటకేనియోజించబడియున్నామని గుర్తెరుగునట్లు ప్రభుత్వము వారు చేయవలసియున్నను, అట్లుచేయుటకు ముందుగా ప్రజలవైపునుండి ఉద్యమముజరుగక యిష్టపూర్తి కాదు. వివిధప్రభుత్వశాఖలు తమతమపనులను ప్రజలకు లాభకరముగను, కష్టములేకుండునట్లును నెరవేర్చుటకు తప్పినచో, దానిబాధ్యతగూడ ప్రజలపైననేయుండగలదు.

మూడవముఖ్య విమర్శనీయ విషయము. సంఘసంస్కారమునకు సంబంధించినవి ఈవిషయమును విపులముగ మఱొకసంచికలో విమర్శించెదము.

(౩వ పేజి తరువాయి)

ఖమ్మం; ౧౦-౩-౧౩౪౩.— నేడు ఉదయము ౯ గం॥ల తర్వాతమరల మహాసభ సమావేశమయ్యెను. రెండు వేలమందికిపైగా ప్రతినిధులును ప్రేక్షకులును హాజరైయుండిరి. అధ్యక్షపీఠమునకు వెనుక వేదికపై యథాపూర్వకముగ వివిధ నాయకులును ఉపన్యాసకులును పత్రికావిలేఖకులును కూర్చుండిరి. అధ్యక్షునికి ప్రక్కనుండు కుర్చీలో ఆహ్వానసంఘాధ్యక్షుడు కూర్చుండియుండెను. వేదికకు కుడిప్రక్కను ఒకకొండడుగల దూరములో ఖమ్మంపోలీసుఅధికారులును, తహసీల్దారున్ను, మరికొందరు యితరఅధికారులును కుర్చీలపై హాయిగా కూర్చొనియుండిరి.

మొదట శ్రీవరదాచార్య మండలివారు మృదంగము ఫిడేలు, హార్మోనియములతో సంగీతమును పాడిరి. తర్వాత హైదరాబాదులోని సుల్తానుబజారు బాలికల పాఠశాల విద్యార్థినులు ముగ్గురు ప్రార్థనసల్పిరి. అంతట శ్రీయుత వనంవేంకటనరసింహారావుగారు తెలుగులో స్వాగతగీతములను చదివిరి షేక్ సిద్దిహుసేను చౌదరిగారును, శ్రీధూపణను గారును కూడ పద్యములుచదివిరి. వీరిరువురిపద్యములు కరతాళధ్వనుల చేతామోదింపబడెను.

విషాదప్రకటనము

అప్పుడు అధ్యక్షులులేచి యీక్రింది తీర్మానమును ఉపపాదించిరి. తీర్మానము గతమహాసభ తరువాత కీర్తిశేషులైన మహాశయుల మరణమునకై విషాదమును ప్రకటించుచున్నది.—

"ద్వితీయాంధ్ర మహాసభతరువాత కీర్తిశాయులైన ఈక్రింది మహాశయుల అకాలమరణమునకు ఈమహాసభవారు తమ విచారమును ప్రకటించుచు, వారికుటుంబములకు తమ పరానుభూతి తెలుపుచున్నారు.

౧. పండిత కేశవరావుగారు.
౨. డాక్టరు మల్లన్నగారు
౩ బాలాజీరావుగారు
౪. బుచ్చిలింగయ్యశాస్త్రిగారు
౫ నాగోజీగారు
౬. మనసారాము గారు"

తీర్మానముపై ఉపన్యసించుచు, అందులో పేర్కొనబడిన మహాశయుల ప్రసిద్ధిని పరిచయముచేసెను. తర్వాత అమహాశయుల అకాలమరణమునకై విషాదము సూచించుటకు, అధ్య[illegible]

క్షుని కోరికపై సభికులందరు ఒకనిముషకాలము లేచి నిలుచుండిరి ఇట్లు మొదటితీర్మానము ఆమోదింపబడెను

రెండవతీర్మానము గ్రంథాలయోద్యమమునకు సంబంధించినట్టిది దీనిని శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు అధ్యక్షుని కోరికపయి ప్రవేశపెట్టిరి తీర్మానమిట్లున్నది.

౫ గ్రంథాలయోద్యమము

"బరోడా రాష్ట్రములోనున్న విధమున యీరాజ్యములో గ్రంథాలయోద్యమమును ప్రవేశపెట్టి పోషింపవలయుననియు ఇప్పుడు పనిచేయుచున్న ప్రజల గ్రంథాలయములకు సాహిత్యద్రవ్యమునుండియు, లోకల్ఫండు, మునిసిపాలిటీల ద్రవ్యమునుండియు విరివిగా ధనసహాయముచేయుటకు యీమహాసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు"

తీర్మానమునుగూర్చి ఉపన్యసించుచు శ్రీయుత ప్రతాపరెడ్డిగారు తీర్మానములో రెండుభాగములు గలవనియు, ఒకభాగము యీతీర్మానమిదివరకు మహాసభలో ఒకసారి చేయబడినట్లు సూచించుచున్నదనియు, కాని అదిమొదలుకొని యింతవరకును తీర్మానము అమలుజరుగకపోవుటచే మరల దీనిని ప్రవేశపెట్టవలసివచ్చెననియు చెప్పిరి. తర్వాత బరోడా రాష్ట్రములోనున్న విధము యెట్టిదో వారు వివరించిరి. బరోడాలో పెద్దపెద్ద పట్టణములందేగాక గ్రామములలోగూడ గ్రంథాలయములు గలవనియు, ప్రతి ౧౦ గ్రామములకు ఒక్కొక్క గ్రంథాలయము ఉన్నదనియు, ఒక్కొక్క గ్రంథాలయములో ౪౦ వేలు, ౫౦ వేలు పుస్తకములు గలవనియు, ఈ గ్రంథాలయములకు రెండంతస్తులు, మూడంతస్తులుగల భవనములు గలవనియు. బరోడారాజ్యమునకు ప్రధాన నగరమగు బరోడానగరములో ౨ లక్షల గ్రంథములు గలవనియు, యీగ్రంథాలయములలో ప్రతియొక్కదాని విషయములోను దాని నిర్వహణకై జనులవలన చందాలుమాత్రము వసూలగు మొత్తము యెంతయుండునో అంత ప్రభుత్వము వారు ఆ గ్రంథాలయమునకు సహాయము నిచ్చుచున్నారనియు, యీకారణమువలననే ఆరాష్ట్రమున గ్రంథాలయోద్యమము పేరుగాంచి అత్యున్నతస్థితిలో నున్నదనియుచెప్పి శ్రీయుత ప్రతాపరెడ్డిగారు ఆస్థితితో మన హైదరాబాదు రాష్ట్రములోని స్థితిని పోల్చిచూపిరి. హైదరాబాదు నగరమందుండు స్టేట్ లైబ్రరీలో ౨౦ వేల గ్రంథములుమాత్రమే గలవు. అవియైనను ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో వ్రాయబడినగ్రంథములే యెక్కువగనున్నవి. మొదట ఆంధ్రజన కేంద్రసంఘమువారి కృషిచే మనరాష్ట్రమందలి తెలంగాణాప్రాంతములలో ౧౦౦ గ్రంథాలయములు స్థాపింపబడెను. వాటికి ప్రభుత్వసహాయము మేమాత్రములేదు. అందులో ౫౦ నశించినవి. ఇటుల హైదరాబాదును బరోడాను పోల్చిచూచుటచే కనపడునదేమన ప్రభుత్వసహాయములేక వట్టిప్రజలసహాయముతో మాత్రమీగ్రంథాలయములను నిర్వహించుట అసాధ్యము. బరోడాలో మునిసిపాలిటీలు, లోకల్బోర్డులు గ్రంథాలయములను పోషించుచున్నవి. మనరాష్ట్రములో లోకల్ఫండుపేర యీవాయు[illegible] వసూలుచేయబడుచున్నదికాని ఆద్రవ్యముచే ఒక్క గ్రంథాలయమైనను ప్రోత్సహింపబడుటలేదు. గ్రంథాలయ ప్రోత్సాహము బరోడాలో ౧౦౦కి ౭౦ మంది విద్యావంతులేర్పడుటకు గలకారణములలో నొకటి మనరాష్ట్రమున గ్రంథాలయస్థితి కనుగుణముగనే నూటికి ౫ వంతున మాత్రమే విద్యావంతులుగలరు. ఇట్టి విద్య యెక్కువగావ్యాపించియుండు [illegible] ఇతరదేశములలో నూతన గ్రంథాలయములకు నుంచి ప్రోత్సాహము కనబడుచున్నది. అమెరికాలో కోటీశ్వరులు కోట్లకొలది ద్రవ్యమును గ్రంథాలయములకై యిచ్చుచున్నారు. కావున మనరాష్ట్ర[illegible] విద్యావ్యాప్తిగ్రంథాలయాభివృద్ధి అవసరము. గ్రంథాలయాభివృద్ధికి ప్రజలసహాయముతోపాటు ప్రభుత్వ[illegible] అవసరము. కాబట్టి యీతీర్మానము ప్రభుత్వసహా[illegible] అని ప్రతాపరెడ్డిగారు తమ యుపన్యా[illegible] ముగించిరి.

[illegible] గంగుల కాయిరెడ్డి [illegible] దూపాటి వేంకటరమణాచార్యులుగారును తీర్మా[illegible] సమర్థించుచు ఉపన్యసించిరి.

వెంకట రమణాచార్యు[illegible] గ్రంథాలయములలో అపుడపుడు [illegible] సమావేశములు జరుగుచుండవలెననియు, స్థానికవృత్తాంత[illegible] అందు వ్రాయుచుండవలెననియు, చారిత్రక[illegible] గ్రంథాలయములలో నానయు[illegible] చెప్పిరి రాష్ట్రమునకంతయు ఒకేపద్ధతి [illegible] ప్రభుత్వసహాయముతో రాష్ట్రమునకంతయు [illegible] గ్రంథాలయము నుండవలెననియు, దానికి శాఖలుగా జిల్లా, తాలూకా, గ్రామగ్రంథాలయముల ప్రజలవైపునుండి [illegible] బడవలెననియు చెప్పిరి.

తర్వాత అధ్యక్షుడు వరంగల్లు [illegible] అబ్దుల్ హానీఖ్ ఖాన్ [illegible] వరంగల్లు [illegible] గ్రంథాలయము స్థాపింపనున్నందుకు సంతోషి[illegible] వరంగల్లు గ్రంథాలయమువలెనే యితర గ్రంథాల[illegible] ప్రభుత్వము వారు సహాయమును [illegible] వలెననియు [illegible] తీర్మానము [illegible] ఆమోదింపబడెను. [illegible] గ్రీవముగ నామోదింపబడెను

(సశేషము)

తృతీయాంధ్ర మహిళా మహాసభ

సంపూర్ణ విజయముతో ముగిసినది

ప్రథమ ద్వితీయాంధ్ర మహాసభలతో పాటు జోగిపేట దేవరకొండలయందు ఆంధ్ర మహిళామహాసభలు జరపఁబడుట ఆంధ్రప్రపంచమునకు విదితమే. తృతీయమహాసభను జరుపుటకు ప్రభుత్వమువా రంగీకరింపగనే ఓరుగల్లుజిల్లాలోని ఖమ్మముమెట్టులో తృతీయమహిళా మహాసభ జరుపుట కాహ్వానింపఁబడెను. విధ్యుక్తముగా నాహ్వానసంఘ మేర్పడెను. సుప్రసిద్ధ విదుషీమణియు, కవయిత్రియు, ఉభయభాషాప్రవీణయునగు చాట్రాతి లక్ష్మీనరసమాంబగా రాహ్వాన సంఘాధ్యక్షురాలుగా నేర్పరుపఁబడిరి వీరు హైద్రాబాద్‌లోని ఆంధ్ర సోదరీసమాజ ప్రథమవార్షికోత్సవ సందర్భమున అధ్యక్షపదవి వహించి తమ అమృతమయమైన యుపన్యాసముచేఁ హైద్రాబాద్ స్త్రీల నుద్బోధించియుండిరి.

హైద్రాబాద్ ప్రతినిధురాండ్రు

ఆహ్వానసంఘపక్షమున హైద్రాబాద్‌లోని వివిధప్రాంతములందలి మహిళల కందఱకును యాహ్వానములందినవి. సుప్రసిద్ధవక్త్రియు,సంఘసంస్కారాభిలాషిణియునగు శ్రీమతి యెల్లాప్రగడ సీతాకుమారిగా రధ్యక్షతవహించెదరని తెలుపఁబడినది. వీరు నగరమందుజరుగు సభల కెన్నియోసారులు విచ్చేసి తనుఅమృతోపమగు ధారచే సభ్యురాండ్ర నాకర్షించియుండిరి.శ్రీయుత బొజ్జం నర్సిములుగారిచే నేర్పాటుఁ జేయఁబడిన ప్రత్యేకమైన మోటారుబస్సులోఁ ప్రతినిధురాండ్రును, అధ్యక్షురాలును, బాలికల ఉన్నత పాఠశాలవిద్యార్థినులును గురువారమునాఁ డుదయమున ౧౦ గంటలకు నగరమునందలి కేంద్రసంఘకార్యాలయమునుండి ఆంధ్రమాతకు జయజయధ్వానములతోఁ బయలుదేరిరి.

సూర్యాపేట వర్తకసంఘము వారి సన్మానము

మార్గమధ్యమున సూర్యాపేటయందలి వర్తక శిఖామణుల పక్షమున శ్రీ పెద్దోజీగారు ప్రతినిధురాండ్రకు అల్పాహార విందొసంగి సన్మానించిరి. సూర్యాస్తమయమునకు పూర్వమే ఖమ్మముమెట్టుఁ జేరి, అధ్యక్షుల ఊరేగింపులోఁ బ్రతినిధురాండ్రును పాల్గొనిరి.

సభాస్థలము

రైలుస్టేషన్ సమీపమున విశాలమైన పొలమునుగైకొని రమణీయముగా నాంధ్రనగరము నలంకరించి మండపములుగట్టించి, శృంగారమైన సభారంగమునమర్చి, ఆహ్వానసంఘము వారు స్త్రీలబసలకుఁగూడ ప్రత్యేకమైన యేర్పాటులొనర్చిరి.

మహిళాసభ

శుక్రవారమునాఁడు మధ్యాహ్నము సభారంగమంతయును మహిళాసభకొఱకు వదలివేయబడెను విశాలమైన యామండపంబంతయును సుమారు మూడువేలమంది స్త్రీలచేఁగిక్కిరిసియుండెను. యిట్టి ప్రచండమైనసభ యిదివఱకెచ్చటను జఱిగియుండలేదు. బాలికల ఉన్నత పాఠశాలా విద్యార్థినులు స్వచ్ఛంద సేవికలుగాఁ బనిచేసిరి.

కార్యక్రమము

భగవద్గీతలోని శ్లోకపఠనముతోఁ గార్యక్రమ మేర్పాటుచేయఁబడెను.

భారత రత్నాకరాంబ, సీతారత్నము, యశోదాదేవియును విద్యార్థినులచేఁ బ్రార్థనగీతములు శ్రావ్యముగా గానముచేయఁబడెను.

తదనంతరము ఆహ్వానసంఘాధ్యక్షురాలు తమ ఉపన్యాసముఁజదివి వినిపించిరి అచ్చుప్రతులు పంచిపెట్టఁబడెను.

అధ్యక్షురాలి యెన్నిక లాంఛనముతో శ్రీమతి యెల్లాప్రగడ సీతాకుమారిగారు కరతాళధ్వనులు మిన్నుముట్టుచుండ నధ్యక్షపీఠము నలంకరించిరి పుష్పమాలాలంకృతలుగాఁ జేయఁబడి, తమ అధ్యక్షోపన్యాసము గంభీరముగాఁజదివిరి, అటుపైన యీక్రింది తీర్మానములు ప్రవేశపెట్టఁబడినవి ప్రతితీర్మానమునుగుఱించి ఉపపాదకురాండ్రును, ఆమోదకురాండ్రును సభ్యురాండ్రందఱకును నచ్చఁజెప్పిరి. వారి యంగీకారము గైకొనఁబడెను.

తీర్మానములు

ఈక్రిందితీర్మానమును శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారు ఉపపాదించిరి.—

౧ „కన్యావిక్రయ, వరశుల్కము లనేక కుటుంబములకు మిక్కిలి హాని గలిగించుచున్నవి గాన ప్రజల శ్రేయోభివృద్ధి కనర్థదాయకములును, హేయములు నగు యీ దురాచారములను మొదలంట నిర్మూలించుటకు శీఘ్రముగాఁ బ్రచారముఁ జేయవలయునని యీసభవారు కోరుచున్నారు.”

దీనిని శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారు బలపరచిరి.

తుదకది బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

ఈక్రిందితీర్మానమును శ్రీమతి సుగుణవతిగారు ఉపపాదించిరి:—

౨. „అతిబాల్యవివాహములు బాలబాలికలపురోభివృద్ధికి వేరుపురుగులై వారిఆరోగ్యమునకు,విద్యాభివృద్ధికి శరీరసౌష్ఠ్యమునకుభంగకరములగుచు అకాల మరణములకు బలహీనసంతానమునకు కారకము లగుచున్నవి గాన నీయతిబాల్యవివాహ నిషేధమునకు శీఘ్రముగాఁ బ్రజలలోఁ బ్రచారమును, ప్రభుత్వమువారు శాసనము గావలయునని యీ మహాసభవారు తీర్మానించుచున్నారు.”

దీనిని శ్రీమతి వ. ఇందిరాదేవిగారు బలపరచిరి.

తుదకది బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

ఈ క్రిందితీర్మానమును శ్రీమతి వ. ఇందిరాదేవిగారు ఉపపాదించిరి. :—

౩. „దేశాభివృద్ధికి మూలసాధనములైన దారమువడుకుట, ఉడుపులుకుట్టుట, చిత్రలేఖనము మొదలగు గృహపరిశ్రమలు ప్రతియింటలేకుండుట విచారకరముగనుక దేశదారిద్ర్యమును తొలగించుటకు గృహపరిశ్రమలను బోషించుచు దేశీయులు దేశీయవస్తువులనుమాత్రమే వాడుటకు బూనవలయునని యీమహాసభవారు ప్రార్థించుచున్నారు.”

దీనిని శ్రీమతి సుగుణవతిగారుబలపరచిరి.

తుదకది బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

ఈ క్రిందితీర్మానమును శ్రీమతి మా. మాణిక్యమ్మగారు ఉపపాదించిరి:—

౪. „ఈరాష్ట్రమున బాలబాలికా పాఠశాలలు జిల్లాలలో మిగుల తగ్గుగానుండుటవలన విద్యవచ్చినవారిసంఖ్య చాల తక్కువగానున్నది. యీలోపమును నిరాకరించుటకు అర్థమునపక్షము వేయిగృహములుగల ప్రతియూరునందును, బాలురపాఠశాలయొకటియు బాలికలపాఠశాలయొకటియు నైన యుండితీరవలయు యీసభవారభిప్రాయపడుచున్నారు „

దీనిని శ్రీమతి న: సుందరమ్మగారు ఆమోదించిరి.

తుదకది బహుజనాభిప్రాయముచే ఆమోదింపబడెను.

ఈ „క్రిందితీర్మానము నుకె. లక్ష్మీబాయిగారు ఉపపాదించిరి:—

౫. స్త్రీల ఉన్నతవిద్యాప్రసారమున కాశమును మాతృభాషయగు ఆంధ్రమును కలిగించుటకు భాగ్యనగరమునందలి స్త్రీ... ములో నెలకొల్పబడి కర్వేగారి ప్రూనా... లయమునకు జతపరుపబడిన బాలిక... రశాల దినదినాభివృద్ధినందుచు... శాలగా మారి నిజామాంధ్ర... స్థైర్యకసంస్థయై నిజామాంధ్ర భాగ్యరేఖయన బరగుచున్న... యభివృద్ధియంతయు కేవల... ముపైననే యాధారపడియు... రును విరివిగ ద్రవ్యసహాయము... మహాసభవారు ప్రార్థించు...

దీనిని శ్రీమతి కె. ... పరచిరి.

తుదకది బహుజనాభిప్రా... దింపబడెను.

ఈ క్రిందితీర్మానమును ... ద్రమ్మగారు ఉపపాదించిరి.

౬. „మనస్త్రీలకు శాసనబద్ధ... హక్కులేవియు లేనందున వారికిఁబ... త్రింటిలోనుస్థిరచరాస్తులలో భాగ... కస్వాతంత్ర్య రహితలై యిహ... లగుచున్నారు గావునస్త్రీ వార... గురించి ప్రభుత్వమువారు శాస... యీమహాసభవారు ప్రార్థించు...

దీనిని శ్రీమతి రాగి పా... ణమ్మగారు బలపరచిరి.

తుదకది బహుజనాభిప్రాయ... దింపబడెను.

అంతటితో ఆదినము సభ చాలి... నది.

మరునాఁడు శనివారముదయ ౧౦ గంటలకు తిరిగి సమావేశపఱుపఁబడినది. జీవహింస నుగుఱించి అరిగె లలితాదేవిగారును వద్మాబాయిగారును ఉపన్యసించిరి. మద్యపాననిరసనమునుగుఱించి వద్దకొండ ఇందిరాదేవిగారు గంభీరముగా నుపన్యసించిరి.

కడపటితీర్మానముచే యీక్రింది స్థాయి సంఘము బహుజనామోదముచే ... బడెను:—

అధ్యక్షురాలు: యెల్లాప్రగడ సీతాకు...

కార్యదర్శులు: ... లక్ష్మీబాయి...

వద్దకొండ ఇందిరా దేవి...

తక్కిన సభ్యురాండ్రు: ౯. వరలక్ష్మమ్మ...

నడింపల్లి సుందర...

సూదపాటి వ...

... ఫార్మసీ, మద్రాసు.
హెడ్...
...ముటరయోగ...
...చీము కారుట...
...మను, ధారా...
ఒకఅణా ఒక... అందులో.
కూపుబజారు,
...కా
...లు
వెల ౧-౦-౦
...1-0
0-1-6
0-1-0
0-1-0
0-8-0
0-2-0
2-0-0
2-0-0
బాజీ కారవ బజారు
వాశీబాయమ్మ...

నిజాంరాష్ట్ర

తృతీయాంధ్ర మహిళా మహాసభ

ఆహ్వాన సంఘాధ్యక్షురాలి

ఉపన్యాసము

ఆంధ్ర సోదరీబృందమా!

చిరకాలమునుండి మన నిజాంరాష్ట్ర స్త్రీజనము విద్యాగంధమెరుంగక కూపస్థమండూకముల వలె చరించుచున్నారు. మరియు మానవధర్మమన నెట్టిదియో తెలియంగక ... ముచేయుటయు ద్రవ్యార్జనముచేయుటయు, బిడ్డలనుకను మనుజులకు ముఖ్యధర్మములని భావించుచున్నారు. విద్య నేర్చుట ద్రవ్యార్జనకొరకే కాని జ్ఞానమునకు కాదు, మోక్షసంగతి వారికి తెలియదు. విద్యాభ్యాసము పురుషునకెంత ఆవశ్యకమో, స్త్రీకినట్టి యవసరమే. ఎందుకన "దేశాధ్యక్షులగు ... రాజులకు మంత్రులెట్టివారో, గృహనిర్వాహకులకు భార్యలట్టివారు. కావున "రాజు విద్యావివేకగారు మంచి ప్రజ్ఞాసంపన్నుడై యుండి మంత్రియున్నడై విద్యాహీనుడైనచో ... మంత్రిచేత రాజకార్యములెట్లు ... ఉపన్యాసము నొనరించెదు? అదేశజనులెట్లు సుఖింతురు" అని ... ఉపన్యాసము ... అన్నట్లు దేశరక్షణము ... చెప్పుచున్నారని మనశాస్త్రము ... ఉపన్యాసము ... గ్రహించి చేయబడినట్లు ... చేయింపగలదు! రాజాయుపన్యాసము ... గృహకృత్యములను ... విద్యావివేకములు లేని స్త్రీ వేళ గృహము యెక్కువగా నుండగలదు ... గలదు. మరియు పురుషునకు స్త్రీ ధర్మచారిణి, యనుచు, ఐహికాముష్మిక ... వారి ... సహాయము గావలెనని మన శాస్త్రములు ... ఉపదేశములు మనశాస్త్రములందు జరుగుచున్నవి కాని ఆపదములనుమనము నూతనముగా నేరుగదా. విద్యా వివేకములుగల ... ఆంధ్రోద్యమము ... వివేకములులేని స్త్రీయు దంపతులైనవారు ... దిగ్విజయం ... రాలేదు. ఇతర ... వృద్ధిపొందుచున్నారు. ఎందుకన "విద్యా ... గలిగిన సంతానము జ్ఞానముగలిగి ... మములకు ... బాలురను, బాలికలనుగూడ స్త్రీలే పెంచుచున్నారు. వివేకములేని స్త్రీలచేత పెంచబడిన పిల్లలెట్లు ... దేశసేవకులకై మనుజులు జన్మించుచున్నారు ... ఇన్నటి విద్యావివేకములు ... ఉపన్యాసము ... దేశసేవచేయుగలరు? దేవరాసులలో నాన ... పెద్దలెందుకు చెప్పుచున్నారు? మనదేశ ఆనుమతి ... గ మన్నది.

కూడ ... ఆత్మరక్షణచేసికొనుటకును, బయలనుండు జీవులను ... ంచుటకు సమర్థులు. ఎట్లన అట్టిసామర్థ్యము గలిగి యుండ ... సమూహములగు దేహములను భగవంతుడు ... నాడు. తక్కువ జీవులకట్టి యనుకూల దేహము ... దయజ్ఞానమునకు గర్వము ... ఇదిభగవంతుని సంకల్పము ... భగవంతుని సూలరూపము ... లోకము ... ఇట్టి యర్ధకృత్యము ... బాలుమాలినచో ... అనువచారపడినవారమగుదుము. మరియు ... జ్యోతిర్లింగము ... భగవద్గ్రహములను ధర్మపదచ్యుతని బొందినవారిమగుడ వగుదుము ... అన్నము చేత విచారించినచో, స్త్రీ పురుషులిద్దరకు మాతృగర్భమున సమానముగ జన్మించుచున్నారు. వేదాంతశాస్త్రరీత్యా విచారించినచో లోకమునజీవుడను ఈశ్వరుడుతప్ప మూడవపదార్థములేదు. కనుక స్త్రీత్వపురుషత్వములు దేహమునకేకాని ఆత్మకులేవు. కనుక నే జీవులందరకు భగవంతుడే యధిష్ఠాతయైయున్నాడు. కనుకభగవంతుడు వలయునేమి ... జీవునివిశేషణము కనుక నే జీవుడన "భగవంతుని ... కాదని మనయాచార్యులువాక్రుచ్చిరి. ఇట్టితత్వ ... ఉపదేశక స్త్రీలకు ఉన్నత విద్యాభ్యాసము ... మాధురాంధ్రమెరుగకేకే తమ్ముతామే కష్టపెట్టు ... న్నారు ఎట్లన బాహ్య వ్యవహారము లొనర్చుటకై ... గృహకృత్యములొనర్చుటకై స్త్రీదేహము ... మరియు స్త్రీకి ధర్మము ... చైతన్యస్వరూపుడై జీవత్వమంగు ధర్మసేవజే ... మాత్రమే నిర్జీవపతులను ప్రత్యగ్రహమునం ... మహామ్మదు ... దొరుచున్నారు ఈనిర్జీవపతిమలో నున్న భగవంతుడు ... ష్టుడుగా? జ్ఞానములేకయేగదా? ఇట్టితత్వము గ్రహింపలేకపోవుట మేధాయా:భూషణం విద్య ... విజేయువరవిద్య, ఇట్టియున్నతవిద్య లేక ... మన స్త్రీలిట్టి మూఢులగుచున్నారు ధర్మసే ... విద్యవలన గలుగును. కావున మన బాలికల ... విద్యాపమొనరింపజేసి దేశసేవా తత్పరలనుగ ... కావున అమ్మలారా? మన స్త్రీల పురాకృత

క్షేత్రములవలన యింకనీ తానమారిగాద మహన్గాను ... విచ్చేసి నారకనుక శ్రీమతిగారుపన్యసించు విషయముల గ్రహించి యీవిషయముల నాచరణకుదెచ్చుటకు ప్రయత్నింతురు.

ఇట్లు విధేయురాలు
చాట్రాతి లక్ష్మీనరసమ్మ.

తృతీయాంధ్రమహాసభ

ఈమహాసభ ఖమ్మముమెట్టునందు ౯,౧౦,౧౧ తారీఖులలో జయప్రదముగా జరిగినది. ౧౦ తారీఖునవాడు మూడుగంటలకు కేంద్రసంఘకార్యాలయమునకై ప్రత్యేకింపబడినగదిలో కేంద్రసంఘసమావేశము జరిగినది. కేంద్రసంఘ కార్యనివేదికను కార్యదర్శిచదివివినిపించెను. పూర్వపు అధ్యక్షులగు శ్రీయుత బూ. రామకృష్ణారావుగారు, క్రొత్త అధ్యక్షులగు శ్రీయుత పులిజాల వెంకటరంగారావుగారికి కేంద్రసంఘముయొక్క భారమప్పగించిరి. యానేక సంఘ ప్రతినిధులు వచ్చియుండిరి.

జీవరక్షామండలి ప్రచారము

(విశేషురి) ...

ఈమండలివారు తమ భజనపార్టీసహా మోటారుబస్సుమీద ఖమ్మములో జరుగుచున్న తృతీయాంధ్ర మహాసభవారలకు జీవకారుణ్యము బోధించుటకై హైదరాబాదు నుండి ౫ డిసెంబరువాడు ఉదయము ౭ గంటలకు బయలుదేరిరి. వీరిలో మగ్గురు భజనికులును, ౩ ప్రచారకులునుండిరి. అనగా మొత్తము ౫ గురుండిరి. మొదటిమకాము ఘటుకేశ్వరము క్షేత్రమును సమీపమునసున్న

కొండాపురము

దేశాభిమానులగు శ్రీయుత నరసింహారెడ్డిగారు మండలివారి కాతిథ్యమొసగి యాదరించిరి. అనాటిరాత్రి భజనయు ప్రవచనము, మాజికులాంతరు (యాత్మజీవ్యపము) ద్వారాప్రచారమును జరిగినది. ఆసభకు ౫౦౦ ప్రజలు వచ్చియుండిరి.

సుబ్బయ్యచౌదరీగారు ప్రచారకులు ప్రోత్సహించి దయచూపుట మానవ ... విధాయకకృత్యమై పరమేశ్వరుడెట్లు ... గ్రహించితి ... యుక్తముసు ... నుమ ... అనుకరించవలసినదనియు ... లేనిచో మానవత్వమెట్లు సిద్ధించు ... మనోహరముగ నుపన్యసించిరి. అచ్చటినుండి బైడలి ... వారు ...

భోనగిరి

వచ్చిరి. భోనగిరిలోను చక్కని ప్రచారము జరిగినది. జనులుపీనులకు విందుగా జీవరక్షకారి ప్రోత్సహించినవారకు మగు బోధనలను, జీవజంతువులనుగూడ ... అనువిని సంతుష్టాంతరంగులైరి. ... ప్రచారమొనర్చుచు ౬ డిసెంబరువాడు

కాజీపేట

వచ్చిరి. ఇది నిజాము రాష్ట్రములోని గొప్పజంక్షను. ఇచ్చటవిశేషముగా రైల్వేసంబంధమైన పనివారలుందురు. కాజీపేటలో గూడ జీవరక్షమండలివారు తమప్రార్థనాగీతములతోను, కరుణాబోధనలతోను ప్రేక్షకులయానంద ... ఇచ్చుట రైల్వేకూలివాండ్రయుండ్లు ౬౦ కలవు. వారిసంఖ్య ౨౫౦. అనాటిరాత్రి అచ్చటమండలివారి సభజరిగినది. మద్యమాంసములవలన నష్టములదెలుపు గీతములు జరుపబడినవి. ... రాత్రి ౯ గంటలనుండి ౧౦ వరకు యాత్మీకదీపముల ద్వారా ప్రబోధము గావింపబడినది. అచ్చటనుండి బైడలి మరునాడు ౯ గంటలవరకు

హనుమకొండ

ప్రవేశించిరి. శ్రీయుత మాదిరాజు రామకోటేశ్వరరావుగారు ఆశ్రయమిచ్చిరి. ఉదయమున ౫ గంటలనుండి ౭ గంటలవరకు నగరసంకీర్తనము చేయబడెను. అరాత్రి ౬ గంటలనుండి ౭ గంటలవరకు భజనలు. ౭ గంటలనుండి ౯ వరకు మాజికులాంతరు ప్రదర్శనములు జరుపబడెను. సుమారు ౮౦౦ మంది సుమారు బోధనలువినిరి. చాలమనోహరముగ కాలముగడచినది. జనులు ఆనందతరంగిత హృదయులైరి.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

వాటాలుగా విభజింపబడిన మూలధనము	...	రూ. ౩,౩౬,౦౦,౦౦౦
చెల్లింపబడిన వాటాల మొత్తము	... ...	రూ. ౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వుఫండు	... ...	రూ. ౭౦,౦౦,౦౦౦

హెడ్ ఆఫీసు:— బొంబాయి

బ్రాంచీలు మ. ఘ. వ. నిజాంరాష్ట్రములో హైద్రాబాదు—దక్కనులోను, సికింద్రాబాదులోను, ఔరంగాబాదులోను, జాల్నాలోను, సైలులోను, లాటూరులోను, రాయచూరులోను, వరంగల్లులోనుగలవు.

ఇండియా అంతటను ౬౦ బ్రాంచి కార్యాలయములును, మరియు పే ఆఫీసులునుగలవు.

పబ్లిక్ డిపాజిట్టులు మొదలైనవి రూ. ౨౫కోట్లకు మించియున్నవి. హైద్రాబాదుకార్యాలయములో జెనానాస్త్రీలసౌకర్యమునకై వర్దాయేర్పాట్లుగల స్త్రీలశాఖయొకటి ప్రత్యేకముగా యేర్పరుచబడియున్నది. కాబట్టి జెనానాస్త్రీలిపుడు బ్యాంకుపనిని స్వయముగా జరుపుకొనవచ్చును. అన్నివిధముల మారకముపనియు, బ్యాంకింగుపనియు జరుపబడును.

అంటిమలేరియా గుళికల సర్టిఫికేటు

(ఉర్దూనుండి తర్జుమా)

కార్వాపురము
హైద్రాబాదు (దక్కను).
౧ ఫిబ్రవరు ౧౯౩౫

నేను అమీనుగారి అంటిమలేరియా గుళికలను మలేరియానివారణకై పిల్లలకును పెద్దవారికిని కూడ ఉపయోగించి చూచినాను

అగుళికలను ఉపయోగించి చూచుటవలన నాకు మొత్తముమీద కలిగిన అభిప్రాయమేమనగా అవి అబ్బుడప్పుడువచ్చు జ్వరములు ప్రారంభదశలో నున్నప్పుడు వాటినిరాకుండ నివారణచేయుటలో మంచిపని చేయును.

దస్తఖతు/- మక్సూద్ అలీఖాన్


జిల్లాల వైద్యశాలల డైరెక్టరు
మ, ఘ. వ. నిజాంప్రభుత్వము

ZANDU Pharmaceutical Works Ltd. Bombay, 23

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై!

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి.

అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి.



ద్రాక్షాసవము

జ్వరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటులను తొలగించును.

౧౫ పౌను బి. జి. రు ౨-౦-౦
౧ పౌను బి. జి. రు ౧-౯-౦
౫ పౌను బి. జి. రు ౦-౧౪-౦



మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుచుందుము.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీ జీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ పౌను బి. జి. రు. ౫-౦-౦ ౫ పౌను బి. జి. రు. ౨-౧౨-౦ ౦౹౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— డోండే బ్రదర్సు యన్. కే. బొగ్గ
జ్యోతిష మహోపాధ్యాయ మరియు ఆయుర్వేదశాస్త్రి
రెసిడెన్సి కాలిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)
పోల్ స్టేషన్ ఏజంట్లు:— ... ... డి. జె. పారెఖ్ అండ్ కో
స్టేషనురోడ్డు, సికింద్రాబాదు.

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు వారిణోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయసూచనలు

పయివ్యాధులలో దేనిచేనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
౨౬, బ్రాడ్వే, మద్రాసు.

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్నివ్యాధులపోగొట్టును. నొప్పులు, వాపులు, చీము కారుట వగైరాలకు చాలామంచిది. అన్నిచోట్లనుదొరుకును, భారామీ తా. రెండుతరహాలువున్నవి పాట్లం ౧కి. ఒకఅణా ఒకసారివాడినమీకే తెల్పును పి. యల్. నారాయణ్ అండుకో. సోలుయేజంట్లు, అండు కమీషన్ యేజంట్లు. తూప్రబజారు, హైద్రాబాదు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛ్రల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కార్డు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు;—
గోలకొండపత్రికాలయము తూప్రుబజారు
హైదరాబాదు (దక్కన్)

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు
సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము రు ౧౦,౦౦,౦౦౦
(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినవి)

జారీచేయబడిన మూలధనము	రు ౧,౫౧,౦౦౦
చందాచేయబడిన మూలధనము	రు ౧,౩౫,౪౦౦
వసూలుచేయబడిన మూలధనము	రు ౧౧౭,౩౫౦

ప్రస్తుతము జారీచేసిన మూలధనము రు ౭,౪౭,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	రు౧౦
అల్లాటుమెంటుచేసిన మూడునెలలలోగా యివ్వవలసిన మొత్తము	రు౨౦
తరువాత ఆరునెలలలోగా యివ్వవలసినది	రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో మెంబరుగా చేరుటకును, ఆంధ్రదేశమందంతటనూ యింకను ముఖ్యపట్టణములలోను బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది ఇట్టి అవకాశము నాంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొంగోరుచున్నాము

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు, ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డుఆఫీసునకుగాని బ్రాంచీలకుగాని, వ్రాసిన బడయగలరు.

కేరలసబ్బు:—కలితిలేనిది, ఇందులో భాదకలిగించు వస్తువులు

యేవియు కలపబడలేదని మేము జిమ్మెదారులము

వెలింగడనునబ్బు:—స్నానముచేయుటకు వుపయోగించు సబ్బులన్ని టిలో ఇది రాజువంటిది.

ఆర్ల్ కౌంట్, విలింగడన్ గారు ఇదేసబ్బు వుపయోగింతురు.

చందనపుసబ్బు:—ఈసబ్బు చల్లదనమును ఇచ్చును. ఎండకాలములో వుపయోగించుటకు చాలా బాగుండును.

వేపసబ్బు:—ఈసబ్బు వేపనూనెతో చేయబడినది. దీనిని వుపయోగించిన శరీరం మనుపుపడి సుగంధముగా నుండును.

కోల్డుక్రీము, చెంచేలి, గులాబి, లెవెండరు వగైరా — ఇదివిస్తారము సుగంధమైనసబ్బులో ప్రతివారును ఉపయోగింప తగినది.

షేవింగుస్టిక్కు:—క్షవరమునకు చాల వుపయోగము. ఇది సుగంధమైనది.

కోలుతారు, కార్‌బాలిక్, వాషింగుబేల్ — ఈసబ్బు అన్నివిధములైన చర్మరోగనివారణి. బట్టలు శుభ్రముగా వుతకబడును.

నకిలిసబ్బులజూచి మోసపోకుడు, జాగ్రత

కేరలసబ్బు, కాల్టికలు ఇనిస్టి ట్యూటు

ఎరల్ కౌంటు అఫ్ఫువిలింగుడన్ గవర్నర్ మదరాసు, తిరువాన్కూరు, కొచ్చిను మహారాజాగార్లు వుపయోగింతురు.

స్థాపకులు:—

ఎం. వి. సుబ్బారావుఅండ్ సన్, 342. హనుమాను టేక్ డి-హైద్రాబాదు.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటన రేట్ల వివరములకు:—"మేనేజరు గోలకొండపత్రిక" హైద్రాబాదు, అని వ్రాయుడు.

బి. జి. భిమ్మభిగి,
గౌలిగూడ హైద్రాబాదు (దక్కన్)

వచ్చినవి క్రొత్తట్యూను రికార్డులు

సక్కుబాయినాటకము

(యఫ్. టి. 3౬౫౧—యఫ్. టి 3౬౫౫)

భగవత్ భక్తులలో నగ్రగణ్యయగు శ్రీమతి సక్కుబాయి యొక్క పావనచారిత్రమును తెలుపురికార్డులు పెక్కురాం ద్రమహాజనుల కోరికపై అనేక వ్యయప్రయాసలకోర్చి యీ నాటకమును ఎనిమిదిభాగములుగల నాలుగురికార్డులలో ప్రచురించియున్నాము. ఆంధ్రదేశము నందంతటను పేరుప్రొగిన విఖ్యాతనటకులీ నాటకప్రకటనమునందు పాల్గొనియున్నారు. పాతభాగములు శెలిబున్న వీరివచోధోరణియు; ఆనందపఠనశులచేయు వీరిగానమున్ను. పతిసక్కుబాయి నర్భలభక్తియు, అత్తగారి గయ్యాళితనమున్ను. శ్రీకృష్ణభగవానుని భక్తరక్షణాసక్తియు, శివనాధయోగియొక్క నిర్భరభక్త్యావేశమున్ను, విశ్వేశ్వరుని వెట్టిచాకిరితనమున్ను, యీ రికార్డులయందు కనులకుగట్టినట్లుగా వ్యక్తీకరింపబడినవి.

ఇటీయాపెట్టును మేము ప్రచురించిన తొలినెలలోనే పెక్కువందల కాపీలకు ఆర్డరు వచ్చియుండుటచే, దీనినికొన దలచువారు ఆశాభంగము కలుగకుండ త్వరపడి. వెంటనే కొని ఆనందింతురుగాకయని మాయాశయము.

భగతలాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము
మష్లీకమాన్ హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశి అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు చాయిపబ్బులు జర్ద కొందలగునవి అమ్మబడును.

శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము. ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు. నేమవరీ సామానులుకూడ ఇచ్చట అమ్మబడును

కే. యన్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

అజీజ్ బిల్డింగ్, "సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్" ఎదుట,

కింగ్ కోటిరోడ్డు హైద్రాబాద్ (దక్కన్)

డొంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనము

పోగొట్టును.

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము గలిగించును.

ఒకబుడ్డీ వెల ౧ రూపాయి.

పోస్టుఖర్చులు ౯ అణాలు.

ఎల్లచోటులందును దొరకును.

K. T. DONGRE & Co,
GIRGAUM, BOMBAY

దివీనస్ అస్యూరెన్సుకంపెనీలిమిటెడ్, ఢిల్లి

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

కొలదిసంవత్సరములోనే కంపెని అద్భుతముగ అభివృద్ధిగాంచినది.

మిక్కిలిసౌకర్యమైన, లాభకరమైన, నవీనపద్ధతులుగలవు.

మా పాలిసీకొరకు త్వరపడుడు.

నైజాం రాష్ట్రమంతటను జీతముపైనిగాని, కమీషనుపైనిగాని, పనిచేయుటకు పలుకుబడిగల యేజంట్లుకావలెను.

దరఖాస్తులు యీక్రింది చిరునామాకు పంపుడు:—

చావలి కేశయ్యపంతులు

బ్రాంచి మేనేజరు

బ్రాంచి ఆఫీసు, మార్కెట్టుస్ట్రీటు, సికింద్రాబాదు.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy

స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యము అత్యావసరము

లేనిచో సంపూర్ణస్వాతంత్ర్యములేదు

సోదరీమణులారా

నేటియీమహాసభకు నన్నగ్రాసనాధిపురాలినిగ నొనరించుట నాస్థితికిమించిన గౌరవమైనది. గతరెండు వర్యాయములు విదుషీమణులు, అనుభవశాలులు అలంకరించిన యీఅధ్యక్ష పదవినినేను సరిగ నిర్వహింపజాలనేమో. కాని లోపాలోపములను మన్నించెదరుగాక.

మహిళోద్యమము

ఇన్నిదినములనుండి మనస్త్రీసంఘము అన్నివిషయముల యందును చాలవెనుకబడియున్నది. కాని యిప్పటికి అన్నిదేశములవలె మనదేశమునగూడ ఆసేతుశీతాచలపర్యంతము స్త్రీలలో స్వతంత్రవాంఛలు మొలకలెత్తినవి. నిజమునకు పురుషులిన్ని దినములనుండి స్త్రీలనణచియుంచినను ఇప్పుడుమాత్రము కొందరు సోదరమహాశయులుగూడ స్త్రీసంఘమునకు చేతనైనసాయమొనర్చుటకు సంసిద్ధులై యున్నారు. ఎట్లయిననేమి. ఇప్పటి మన ఉద్యమము చాలఅభివృద్ధిలోనికి వచ్చినది. స్త్రీలలో చాలమంది అనేకకళలయందు ప్రప్రథమమున నుత్తీర్ణలగుచున్నారు. పలువిధములగు పోటీలలో అతివిషమపరిస్థితులలో పురుషులతో సమముగ, పురుషులకన్న నెక్కుడుగకూడ విజయమును గాంచగల్గుచున్నారు. సంఘసంస్కరణమునందు, దేశసేవయందు ధర్మకార్యములయందు పురుషులతోపాటు ముందంజ వేయుచున్నారు. అనేక పదవులను ఉన్నతోద్యోగములను ఆక్రమించుకొని ప్రకాశించుచున్నారు. కాని భారతీయమహిళోద్యమము జరుగవలసినంత తీవ్రముగ జరుగక మందగమనమున నడుగులిడుచున్నది. దీనికికారణము గ్రామవాసినులగు స్త్రీలయందెక్కువగ ప్రబోధము జరుగకపోవుటయే ప్రతిస్త్రీయు పురుషులవలెనే సర్వస్వాతంత్ర్యములననుభవించుటకు తమకుగూడ హక్కుగలదని తెలిసికొనిననేగాని ఏమాత్రము లాభముండదు ఇంకను చాలమందిస్త్రీలను అనేక శతాబ్దములనుండి స్థిరచరాస్తులతోపాటు పురుషుల స్వాధీనమైయుండుటచే అలవడిపోయినందున తాము కొంతహీనదశయందున్నామని గాని, తమకు కొన్నిసంస్కరణము లవసరములనిగాని తెలియనుగూడ తెలియదు. ఏసంఘము అభివృద్ధికి రావలసియుండెనో ఆసంఘీయులకే దాని తత్వము తెలియనియెడల నింక నభివృద్ధియెట్లగును? కొంతవరకు పురుషుల సహాయ మవసరమైనప్పటికి స్త్రీలు తమ స్వీయశక్తిని గుర్తించి కృషిసలపిననేగాని సత్వరస్వాతంత్ర్యము లభింపజాలదు. కనుక ముందుగ సామాన్య స్త్రీలయందంతటను బాగుగప్రబోధము కలుగవలెను.

విద్య

సామాన్యముగ స్త్రీజనమందంతటను విద్య విరివిగవ్యాపించినయెడల నేవిధమైన ప్రత్యేకప్రచారము అవసరములేకయే వారియందే స్వాతంత్ర్యబుద్ధిబైలుదేరును. కనుక వారియందు విద్య బాగుగ వ్యాప్తినొందునట్లు జేయవలసియున్నది. ప్రస్తుతము మన నిజామాంధ్రస్త్రీలయందు విద్యచాలతక్కువగ నున్నది. కేవలము ఉత్తరములువ్రాయుటకును చదువుటకును పనికివచ్చునంతె విద్యగల "సాక్షర" లగు స్త్రీలసంఖ్య 1931 సంవత్సరపు జనాభాలెక్కప్రకారము వేయింటిలో పన్నెండు మాత్రమే యుండెను. హిందుదేశములోని యితర రాష్ట్రములయందలి సంఖ్యలు చూడుడు. దానిలో సాక్షరల అంకెలు వేయింటికి యీవిధముగనున్నవి.

బంగాళము	మద్రాసు	బొంబాయి	మైసూరు	బరోడ
188	110	14[illegible]	174	331

నిజాంరాష్ట్రములోని అత్తాపుల్లజిల్లాతరువాత వరంగల్లు జిల్లాయె పెద్దది. ఈజిల్లాలో గతజనాభాలో వేయింటిలో నలుబది మంది సాక్షరలుండిరి. మొన్నటిజనాభాలో ఇది ఏబదియైదువరకు వృద్ధిజెందినది. కాని స్త్రీలలో సాక్షరలసంఖ్య మునుపటికంటె తగ్గినది. ఇదిచాల విచారకరమగు అంశము.

శ్రీమతి సీతాకుమారిగారు
తృతీయాంధ్రమహిళామహాసభాధ్యక్షురాలు

ఇకవిద్యనేర్పు పాఠశాలలసంఖ్యకూడ తృప్తికరముగలేదు. మొత్తముమీద రాష్ట్రమంతకును గలిపి మనకుగలపాఠశాలలు 691. అందుచదువుకొను విద్యార్థినులసంఖ్య 15560. ఇందులో ఉన్నతవిద్యకుచదువువారిసంఖ్య నూటికిఇద్దరికన్నను తక్కువ నూటికి తొంబదితొమ్మిదిమంది ప్రారంభవిద్యయందే ఉన్నారన్నచో మన విద్యావిధానమెంత అననుకూలముగ నున్నదో చూడుడు. ఆయున్న పాఠశాలలుకూడ ఉరుదు, ఇంగ్లీషుద్వారా విద్య నేర్పునవియై ఉన్నవి. అంతియేగాని మనమాతృభాషయగు తెలుగుద్వారా ఉన్నతవిద్యను నేర్పుటకింకను మనప్రభుత్వమువారు ఆరంభింపలేదు. ఆకొరత దీర్చుటకు మన సోదరమహాశయులు కొందరు నగరమునందొక ఉన్నతపాఠశాలను స్థాపించి యెంతయో సమర్థతతో దానినినడుపుచున్నను, ప్రభుత్వమునుండియింతవరకు యేమాత్రముసహాయము లభింపకపోవుట మిక్కిలిశోచనీయము. మరియు స్త్రీలకు గౌరవప్రదముగ జీవనములభింపజేయుసంస్థలుగూడ నవీన పద్ధతిపై ఇంకను బయలువెడలలేదు. బొంబాయి,పునహా, మద్రాసులయందు ఇట్టి స్త్రీసేవాసదనములను స్థాపించి ప్రత్యేకోపాధ్యాయినులమూలమున వివిధకళలను పరిశ్రమలను నేర్పుచున్నారు. మన రాష్ట్రమునందుగూడ ఇట్టిసంస్థల అవసరమెంతయోగలదు. ప్రభుత్వమువారు గృహపరిశ్రమల నేర్పుటకొకఉత్తమ సంస్థనుహైదరాబాదులో పురుషులకొరకేర్పరచి యున్నారు. దానియందె స్త్రీలకొకశాఖ నేర్పరచుటవసరమని ప్రభుత్వమువారిని ప్రార్థింపవలెను. ఇప్పుడున్నయీకొద్ది బాలికాపాఠశాలలకుకూడ శిక్షణపొందిన హిందూఉపాధ్యాయినులు దొరకుట దుర్లభముగానున్నది. కనుకయెక్కువమంది ఉపాధ్యాయినులను తయారుచేయు ప్రయత్నములు జరుగవలయును.

కేవలము పాఠశాలలమూలమున వీలుకానియెడల చిన్న చిన్న స్త్రీసంఘములద్వారా విద్యనేర్పవచ్చును. సామాన్యముగ గృహిణులగు స్త్రీలందరును ఇట్టిసమాజముల మూలమున నెంతయో నభివృద్ధిచెందవచ్చును. మరియు వార్తాపత్రికలద్వారా ఇతర దేశములయందలి స్త్రీలెట్లు అభివృద్ధినొంది, క్రమముగ సర్వహక్కులను స్థాపించుకొనుచున్నారో కనుగొనవచ్చును. కాని స్త్రీవిద్యాభివృద్ధికి ప్రధానమైన కరువులగు [illegible] విద్యనొసగుట మంచిదనహారాజు, గోఖలేమహాత్ములు చున్నవి. వారికి బుద్ధులతోవడుచేతనే కొమ్మకట్టియున్నత్వము గృహనిర్వహణము లగు. కనుక స్త్రీలయందీవిరికితనము నశించుటకు పురుషులకూడ విధిగ తోడ్పడవలసి

నియు కొందరభి[illegible]ప్రాయపడుచున్నారు కాని స్త్రీలకు విద్యావిష యమున గతులు, [illegible]లేని సంపూర్ణ స్వాతంత్ర్య ము కావలెను. వారు పురుషులతోపాటు సర్వవిద్యలను సంపూర్ణ ముగ నభ్య[illegible]యుండవలెను. స్త్రీసంఘమంతయు కేవలము [illegible] నని శాసించుటకెవ్వ రికిని [illegible], అభిరుచులను, ఆదర్శ[illegible], [illegible] కూ[illegible] అనుసరించి యే[illegible] [illegible] కలిగియుండవలెను. ఎట్టులైన [illegible], నీచముగ, చౌకగ, నిర్బంధ ముగ స్త్రీ[illegible] నారీలో యింకనుగొప్ప గొప్ప[illegible] స్త్రీసంఘోపయుక్త ము[illegible]వలయును. ఇతరభావల యందు [illegible] స్త్రీ[illegible] స్త్రీజనోప యోగ[illegible] పుస్త[illegible] [illegible]కరింపవలయును. కే వలము [illegible]తో [illegible] ప్రవృత్తినొందక మనస్త్రీలు గూడ దేశ[illegible] సాంఘిక, రాజకీయచరిత్రి ములను తెలిసికొనుచుండవలెను. అప్పుడుగాని స్త్రీలకు విద్యా స్వాతంత్ర్యము పూర్తిగ లభించును.

సాంఘిక స్థితి

ఇక సాంఘికకృషిని తలపెట్టినయెడల నెంతయో అభివృద్ధి జరుగవలసియున్నది. ఇది యేమి దురదృష్టమోగాని ప్రస్తుతహిం దూసంఘ దురాచారములన్నియు స్త్రీసంఘమునకే యనర్థదా యకముగ నున్నవి. పురుషులకు వానివలని నష్టము చాలస్వల్ప ము. ముఖ్యముగ మననిజామాంధ్రదేశ ప్రాంతములయందు యెక్కువ వ్యాప్తియందున్న అతిబాల్యవివాహములవలన కలుగు నష్టమెంతయోకలదు. దురదృష్టమున భర్త గతించినచో అతిబాల్య మునసే దుర్భరమగు వితంతుత్వమును వహించి సుఖజీవితమున కును, శుభకార్యములకును దూరులై ఆర్థిక దురవస్థలకు లోనై ని రాశ నిస్పృహలకు జిక్కి మానసికవ్యాధులకు బాల్పడి వ్యర్థజీవి తమును గడుపవలసినవారగుచున్నారు. అటులుగాక దంపతు లిరు వురును జీవించియున్నచో మిక్కిలి పసితనముననే మాతృత్వము ను వహించి, ఒక్కశిశువుతోనె తనశరీరమునందలి బలమును, ఉ త్సాహమును, తేజమును గోల్పోయి, బలహీనులు, వికలాంగులు, అల్పాయుష్కులు నగు నాదురదృష్ట శిశువులచే సంఘమునకును, దేశమునకును తీరనిద్రోహమాపాదించుచున్నారు. కనుక స్త్రీలకు గూడ మైనారిటీ వదలువరకైనను వివాహము చేయకయుంచినచో ఇప్పటి నిశ్శక్తి, నిర్జీవతలను వదలి సుఖవతులై యుండగలరు. పు నర్వివాహాధికారము లేకపోవుటచే లక్షలకొలది స్త్రీలు కష్టముల ననుభవించుచుండగ పురుషులకు ద్వితీయవివాహము, బహుభా ర్యాత్వము సంఘనియమమునకు విరుద్ధము కాకుండుటచే కృత్యా కృత్య విచారములేక యెనుబదవయేట వివాహమాడని పుణ్యపురు షులుగూడ కొందరుగలరు. అట్టివారు సమానవయస్కులగు వితం తువులను వివాహమాడినను గొంతమేలేకాని, ఈవృద్ధమహాశయు లకు కావలసినవధువులు కేవలము బాలికలు మాత్రమే. ఇట్టివా రిని దండించుటకుగూడ శిక్షాస్మృతియందలి యేనిబంధనయు వ ర్తింపదేమో! వీరియనుగ్రహమువలన దేశమునందు బాలవితం తువుల సంఖ్యమాత్రము వృద్ధియగుచున్నది. వితంతువివాహ ములిప్పటికిని పెద్దపెద్ద నగరములందు తప్ప దేశమునందన్నిప్రాం తములయందు విరివిగ జరుగుటలేదు. వీరిని వివాహమాడుటకు గూడ తగినంతమందియువకులు ముందునకువచ్చుటలేదు. కనుక స్త్రీలసాంఘిక పరిస్థితులు చక్కబడవలెనన్నచో దేశమునందచ్చ టచ్చట వితంతూద్వాహసంఘములను స్థాపించి మొన్న మొన్న నే శాసనసభచే నామోదింపబడిన విధవావివాహశాసనమువలని లాభములనుబోధించి తగినవితంతువులకు వివాహములను చేయింప వలెను. ఇట్లే అనేక విధములగు సంస్కరణము లింకను జరుగ వలసి యున్నవి.

ఆర్థిక స్వాతంత్ర్యము

ఇప్పుడుమనస్త్రీలు ఆర్థికముగ చాలదురవస్థయందున్నారు. ఈవిశాలప్రపంచమున స్త్రీకి నాదియని చెప్పుకొనుట కేదియునుండ దు. తండ్రియింటినుండి కాని, భర్తయింటినుండి కాని ఆమెకొక్కపైస గూడరాదు. ఉదారుడగుభర్తయు, విశ్వేయులగు భార్యయు నమ కూడినయెడల భర్తదయతలచి నగలు చీరలు కొనియిచ్చుటగలదు. ఇం దువలన స్త్రీలకేమియు లాభములేకపోగ పురుషులు యిచ్చవచ్చిన పుడు దాచుకొనుటకును, సమయమువచ్చినపుడు తీసికొనుటకును యుపయోగించు ధనపుపెట్టెలుగా మాత్రము పనికివచ్చుచున్నారు. అట్లుగానియెడల సామాన్యస్త్రీలెల్లరును ఆర్థికము[illegible] పెక్కు యిడు మలుబడువారైయున్నారు. స్త్రీలు తమకిష్టమగు పుస్తకములు, వా ర్తాపత్రికలు తెప్పించుకొనుటకును, స్త్రీసంఘములయందు సభ్యు రాండ్రుగా నుండుటకును తమకవసరమైన యితరభిక్షల నొసగు కొనుటకును స్వీయధనము లేకపోవుటచే వారి యభివృద్ధి కేవలము పురుషుని యనుగ్రహముపై నాధారపడియున్నది. ఈవిశాల ప్ర కృతిలో ఇన్నికోట్ల జీవరాసులలో ఒక్క భారత స్త్రీ తప్ప మరియే ప్రాణియు తమ జీవనభారమును పరునిజీవితముపై మోపుటలేదు. తక్కువజాతి కార్మిక స్త్రీలుగూడ తమయుదరపోషణమును తమ స్వయంకృషిపై నిలుపుకొని జీవించుచున్నారు. కేవలము నాగ రికులును, అగ్రజాతులవారును అగు[illegible] స్త్రీలయందే ఈనికృష్ట ము వ్యాపించియున్నది ఇట్లారికముగ, స్త్రీపురుషునిపై నాధా రపడుటచేతనే పురుషులకు సహజముగ స్త్రీలపై నుండవలసినభ క్తి, ప్రేమ, గౌరవములనుగోలుపోయి వందలు, వేలు వరశుల్కము సమర్పించిననేగాని భర్త లభింపని దైన్యమునకు బాల్పడి యేమా త్రము విలువలేని పదార్థమైపోయినది. హాయిగ, నిర్భయముగ, స్వేచ్ఛగ, సమస్తశక్తులతోను ప్రకాశింపవలసిన స్త్రీ తిండికి బట్ట కుగూడ పురుషునిపై నాధారపడవలసి వచ్చుటచేతనే ప్రత్యేక వ్యక్తిత్వము నశించి కేవలము పురుషునిఛాయగ మాత్రమేనిలిచి పోయినది. అనగ స్త్రీకికుల, మత, గోత్రములు, పదగౌరవములు భర్త నుంచి యేర్పడునుగాని స్వీయప్రతిభచే నేర్పడుటలేదు. రాజకుమా ర్తె కూలివానిని పెండ్లాడిన నామెగూడ కూలిదియగుచున్నది. కా పువానికూతురు రాజును పెండ్లాడిన ఆమె రాణియగుచున్నది. అంతియెగాని స్త్రీకి ప్రత్యేకముగ యేపదవియులేదు కనుక స్త్రీలెల్ల రు ముఖ్యముగ యీఆర్థికస్వాతంత్ర్యము లభింపజేయు హక్కులకై సంఘములద్వారా వ్యక్తిపరముగ మిక్కిలి యాందోళన సలుప వలసియున్నది. ఎటులైనను స్త్రీలు పురుషులతో సమముగ ధన మునకు వారసులైనచో బహుళసంఖ్యాకములైన సాంఘికనిర్బంధ ములు స్వాతంత్ర్యనిరోధకములగు పెక్కు చిక్కుసమస్యలుగూడ విడిపోవును. సమయమువచ్చినప్పుడు ధనసంపాదనకుపకరించువిద్య నే స్త్రీలుగూడ నేర్చుకొని యుండవలెను. సకలకార్యములును సర్వస్వాతంత్ర్యములును, కీర్త్యున్నతులును, ఆదరాభిమానములును ధనైకసాధితములుగనుక స్త్రీలందరును అవసరము, అవకాశము, సామర్థ్యముగలిగినప్పుడు గౌరవముగ ధనముసంపాదించుట, దాని నుచితరీతిని వ్యయపరచుట నెరిగియున్నయెడలనె సత్యస్వాతం త్ర్యము లభింపగలదు.

మతము

మతమునుగురించికూడ స్త్రీలు బాగుగ తెలిసికొనియుండవ లెను. స్త్రీలకు మతగ్రంథములయందెక్కువ ప్రవేశములేకపోవుట వలననే మతనియమము లెందుకు నియమింపబడినవో, ఏధర్మసూ త్రము లెందుకొరకు సృష్టింపబడినవో తెలిసికొనజాలక అవసర ములగుపనులుకొన్ని విడనాడుటయు, అనవసరమగుదాని నాచరిం చుటయు తటస్థించుచున్నది. కనుక నతిప్రాచీనమును, ఆదర్శ ప్రాయమును, అగు నీయార్యమతము జీవించియుండవలెనన్నచో స్త్రీలకుగూడ సంపూర్ణముగ దానితత్వము తెలిసియుండవలెను. వేదకాలమున స్త్రీలకు సర్వస్వతంత్రములుండెడివి. గార్గి, సులభ, బడబ, మైత్రేయి, సరసవాణి మొదలగు విదుషీమణులు వేదాం తమునందు అపారజ్ఞానమునార్జించి బ్రహ్మజ్ఞానచర్చలయందు మహాఋషులతో సమముగ వాదించెడివారు. [illegible]శ్వల, ముద్గలాని యను వీరవనితలుఋగ్వేదకాలమున అఖండమగుకీర్తి నిగడించిరి. మరియు లీలావతియను విదుషీమణి గణితశాస్త్రమును, ఖనాదేవి జ్యోతిశ్శాస్త్రమును, లక్ష్మీదేవి న్యాయశాస్త్రమును రచియించి స్త్రీలుగూడ సర్వవిద్యలయందును పురుషులకు తీసిపోరనుసంగతి ననేకరూపముల స్థాపింపజేసిరి. అంతివరకెందులకు? ప్రథమవేద మైన ఋగ్వేదమునందును, ఉపనిషత్తులయందును, స్త్రీలురచియిం చినకొన్ని భాగములుకలవని శ్రీ కావ్యకంఠ గణపతిశాస్త్రిలవా రొకసారి నుడివియున్నారు. అశోకుని కాలమునందుకూడ కేవలము

బౌద్ధభిక్షుకులేకాక అశోకుని అంతఃపురస్త్రీలుకూడ కొందరు మత ప్రచారముచేసెడివారని తెలియుచున్నది. కాని పురాణకాలమున మాత్రము స్త్రీలహక్కులను చాలసంకుచితపరచి కేవలము వారికి సేవాపిధానము మాత్రమె నేర్పి వారివ్యక్తిత్వములను చంపివైచినారు. ఐనను స్త్రీపురుషు లిరువురకును పనికివచ్చు నిత్యధర్మములుకూడ కొన్నిపురాణములయందు లేకపోలేదు. కాని స్త్రీలుగూడ సర్వమతగ్రంథములను సాకల్యముగజదివి వానియందేమాత్రమైన మంచియున్నచో గ్రహింపవలసియున్నది.

సోమరితనము-సంఘసేవ

ప్రస్తుతకాలమున స్త్రీలకు ధనసంపాదనావసరములేకుగను, అవరోధమువలన ఎట్టిబహిరంగప్రదేశములకుగాని వెళ్లుటకు వీలులేకుండుటను వారియందు సోమరితనము చాల ప్రబలిపోయినది. ... స్త్రీలను తను జీవితోద్దేశ్యమె తెలియదు ... యేదేశస్త్రీలుగాని భారతస్త్రీలవలె వ్యర్థజీవితమును గడుపుట లేదు. మనకతిసమీపముననున్న బర్మాదేశపుస్త్రీలు పురుషులకన్నగూడ అతిచురుకుగ గృహకృత్యములను, వైశ్యవ్యవహారములనుగూడ నిర్వర్తించుకొనెదరు. వ్యవసాయమునకెక్కువ పేరొందిన హాలెండుదేశపుస్త్రీలు పురుషులతోసమానముగ వ్యవసాయమున పాటుబడుటయెగాక, మిగిలినకాలమునుగూడ నూలువడకుట మొదలగు గృహపరిశ్రమలతో ఒక్కనిముసమునుగూడ వృథగ బోనిచ్చుటలేదు. ఇంకను పాశ్చాత్యదేశములయందలిస్త్రీలు అనేక విషయములయందు కృషిసలిపి ప్రకృతిపరిణామమునందు, శాస్త్రీయవిషయములయందు, యంత్రనిర్మాణమునందుగూడ అనేకవిధముల పరిశోధనచేసి అత్యవసరములును, అమూల్యములును, అతివిస్మయజనకములును అగు పెక్కువిషయములను కనుగొని దేశమునకు హితముగూర్చుచున్నారు. కాని ఒక్కభారతస్త్రీలుమాత్రమె తమయథాప్రకారజీవితమునకు భంగములేకుండ అసంఖ్యాకసంఘదురాచారములలో శతసహస్రదాస్యబంధనములలో, స్వకీయహీనదశనుగూడ తెలిసికొనజాలనిస్థితిలో, ప్రపంచమునందెవ్వరికిని లేనిసంతృప్తితో జీవనము గడుపుచున్నారు. ఉద్యోగములమాట, పెద్దపెద్దపరిశోధనములమాట అటుంచుడు. ప్రస్తుతగృహకృత్యములనన్నిటిని నెరవేర్చుకొనుచునె సంసారిణులగుస్త్రీలందరును నిర్వర్తింపదగిన సంఘసేవ యెంతయో గలదు. మనదేశమునందు విపరీతముగ పెరిగిపోవుచున్న కోట్లకొలదిస్త్రీల యాకస్మికమరణములకును, శిశుమరణములకును కారణములారసి వారికితగిన సహాయముజేసి, అట్టి అపాయములనుండి వారినికాపాడుట, రోగార్తులు, కృశీభూతులునగు బీదస్త్రీలకొరకాశ్రయగృహముల నేర్పరచి వారిబాధ నివర్తింపజేయుట, మనసంఘదురాచారముల నెరుగని సామాన్యస్త్రీలకందరికిని బోధించి, తన్నివారణోపాయములనుపదేశించుట మొదలగుసేవ యెంతయో జేసినగాని మనదేశముగూడ సాటిదేశములలో తల నిలుపుకొనజాలదు. ఇంకను తగినవిద్య, సామర్థ్యము, పలుకుబడిగలస్త్రీలు చిన్నచిన్న స్త్రీసంస్థల నేర్పరచి వానిమూలమున స్త్రీలకు ప్రస్తుత ప్రపంచవిజ్ఞానమును కలిగింపవచ్చును. లలితకళలను, శిథిలమైన గృహపరిశ్రమలను స్థాపింపజేసి వారి సోమరితనమును నిర్వ్యాపారత్వమును, విదేశీవ్యామోహమును పోగొట్టి దేశపు ఆర్థికస్థితిని చక్కబరుపవచ్చును. అతిబాల్యవివాహములను, వృద్ధవివాహములను అసంబద్ధవివాహములను సంఘముద్వారా మాన్పింపవచ్చును. ముఖ్యముగ గ్రామప్రాంతములందు విషజ్వరములు, అంటువ్యాధులు వ్యాపించినపుడు గ్రామమును పరిశుభ్రముగ నుంచుటయందును తగినసేవాశిబిరముల నేర్పరుచుటయందును స్త్రీలే యెక్కువగ బాధ్యతవహింపవలసి యున్నది. మరియు నిజామాంధ్రదేశపు తక్కువజాతులలో స్త్రీలయందుగూడ త్రాగుడు మొదలగు దురలవాటులెక్కువగ కలవు. కనుక విద్యావతులగుస్త్రీలు వానివలని నష్టములనుబోధించి వానిని మానునట్లుచేయవలెను. సంఘమునకనర్థదాయకమగు అస్పృశ్యతనుగూడ నివారించుటకు స్త్రీలె యెక్కువగ ప్రయత్నించవలయును. ఇట్లు వారివారిపరిస్థితుల కనుకూలమగుసంఘసేవ స్త్రీలు స్వయముగ నొనరించుకొనవలసినదెంతయో గలదు.

ఆరోగ్యము

స్త్రీలయందీవిధముగ సోమరితనము, నిర్వ్యాపారత అధికమైనకొలది వారిఆరోగ్యముకూడ భంగమౌచుపోవుచున్నది. జనపరిగణనపునివేదికయందు ... స్త్రీసంఖ్య నానాటికి క్షీణించుచున్నదనియు ... స్త్రీలెక్కువ అనారోగ్యముగ నుండుటయె ... నాటిజీవితముగూడ పురుషులకన్న ... దీనికి కారణములు ... బాల్యవివాహములు, ... మాత్రమెకాక ... ఒకటియైయున్నది. ... ప్రకృతిమాత ప్రసాదించిన ... స్త్రీలు ... నారు. అనేకశతాబ్దములనుండి ... ఆఫ్ఘనిస్తాను, టర్కీ ... లలోని స్త్రీలె ... కనుక ... అవరోధమునస్త్రీ ... అంత మేలు.

ఇంకను స్త్రీలయనారోగ్యమున ... మూఢనమ్మకములుగూడ నొకకారణమైయున్నది. గ్రామదేవతలకు ... దేవతారాధనము, భూతప్రేతములవలనిభయము ... మొక్కుబడులు ... మొదలగు మూఢవిశ్వాసములు ముఖ్యముగ ... స్త్రీలయందెక్కువగ ... పోవుటచేత స్త్రీలు ఆరోగ్యమునందును, ఆర్థికమునందునుకూడ నష్టపడుటయెగాక ఇతర దేశములయందు ... పరిహాసపాత్రులగుచున్నారు. ఈవిషయములోగూడ అనేకమంది మహాశయులు పరిశోధనజేసి భూతప్రేతములు లేవని నిరూపించియున్నారు. కనుక ఇట్టి వెఱ్ఱినమ్మకములను స్త్రీలు సాధ్యమైనంత త్వరగ వదలిపెట్టవలెను.

పిరికితనము

ఇట్టినమ్మకములచేతను, వెనుకవివరించిన ఘోషాపద్ధతిచేతను స్త్రీలలో పిరికితనమెక్కువగ వ్యాపించినది. కేవలము స్త్రీయొక్కతెఎక్కడకుపోవుటకుగాని, పనిచేయుటకుగాని అసమర్థురాలు. ఎల్లవేళలనామె పురుషసహాయము లేనిది యేకార్యమును నిర్వహింపజాలదు. ఈ పిరికితనమునకు ముఖ్యముగ మూడుకారణములుకనబడుచున్నవి. మొదటిది పిశాచములవలని భయము, ఇదిముఖ్యముగ రాత్రులయందు కలవరపెట్టును. కనుక నట్టిభయము నిజముగ భూతములులేవనియు, వానికి సంబంధించినకథలన్నియు కల్పితములనియు వ్యాధులన్నియు పైత్యవిభ్రమములనియు దృఢముగనమ్మినయెడల నశించిపోవును. రెండవది చోరులవలనిభయము. స్త్రీలవద్దయెక్కువగ విలువగల నగలుండుటయె ఇందులకుకారణము. అమితముగ నగలనువాడుట దేశపు ఆర్థికస్థితికికూడ భంగముకలిగింపగలదు. ఏలనన అనవసరముగ వేలకొలది రూప్యముల నాభరణరూపమునయుంచుటకంటె వానినే దేనియొక వ్యాపారసంస్థయందిడినచో కొందరు నిరుద్యోగుల కాశ్రయము కలిగింపవచ్చును. కాననిట్టిబంధనముల విడనాడినను నష్టములేదు. ఇక మూడవది దుర్మార్గులగు పురుషులవలనిభయము. ఇట్టిభయము సామాన్యముగ యౌవనప్రారంభమునుండియె పుట్టుచున్నది. ఇదిస్త్రీలువిద్యావతులై, ఘోషావదలి పురుషులతోకలిసిమెలసి వర్తించుటకలవడినయెడల నశించిపోగలదు. అప్పుడుస్త్రీలుకూడ సహజముగ, స్వతంత్రముగ నిర్భయముగ పురుషులనెదిరించు సామర్థ్యమును గలిగియుండగలరు. స్త్రీలిట్లుతమసంఘముల కెగాక వంశపరంపరానుగతముగ తమసంతతియగు పురుషులకుగూడ బాల్యమునుండియు పిరికితనమును, సోమరితనమునుగూడ నేర్పియుండుటచేతనే భారతీయులయందిట్టి సోమరిపోతులగు వాక్యశూరులు యెక్కువగకనపించుచున్నారు. స్త్రీలు విద్యావతులు, ధైర్యవతులు, దేశస్వాతంత్ర్యప్రియులు నైనచో వారియందు మహాత్ములుదయింతురనుట నిక్కము. ప్రపంచమహాపురుషులగు నెపోలియన్‌చక్రవర్తి, శివాజీమహారాజు, గాంధిమహాత్ముడు మొదలగువారు తమతల్లులప్రభావముచేతనె తమకిట్టియౌన్నత్యము ప్రాపించెనని నుడివియున్నారు. కనుకస్త్రీలయందీపిరికితనము నశించిపోవలయునన్నచో పురుషులకూడ విధిగ తోడ్పడవలసియున్నారు.

వ్యాయామము

ఇంకను స్త్రీలయారోగ్యము సరిగ నుండవలెనన్నచో వారు నియమితమగు వ్యాయామముకూడ తీసుకొనవలసియున్నది. ఇంచుక చల్లగాలియందు తిరుగుటచేగాని, వినోదకరమై కొలదిగ పరిశ్రమయిచ్చెడి యాటలచేగాని, సందర్భోచితమగు శరీరసాధనచేగాని ముఖ్యముగ స్త్రీలయందెక్కువ వ్యాప్తియందున్న క్షయ, అపస్మారకము, గర్భాశయవ్యాధులు మున్నగుజాడ్యములు నివారింపవచ్చునని చాలమంది ప్రముఖులగు డాక్టరులభిప్రాయములనిచ్చియున్నారు. కనుక ఇట్టి దేహపరిశ్రమలకుగూడ స్త్రీసమాజములు, ముఖ్యముగ బాలికాపాఠశాలలు శ్రద్ధతీసుకొనవలసియున్నది. విద్యార్థినులు తమశరీరారోగ్యమును చక్కగనుంచుకొనుట నేర్చుకొననిది యేవిద్య యెంతనేర్చుకొనినను లాభముండదు. వారిపరమావధి ఉద్యోగముకానిండు, గృహనిర్వాహణముకానిండు దేనికైనను వారియారోగ్యము సరిగనున్ననే పని జరుగగలదు ఇంతేగాక సంఘశ్రేయముకొరకును, తమయారోగ్యము కొరకునుగూడ స్త్రీలు పదునెనిమిది, లేక యిరువది సంవత్సరముల వరకైన విధిగ బ్రహ్మచర్యమును పాలింపవలసియున్నది. ప్రస్తుత హిందూసంఘనియమములు స్త్రీలయెడ నతిక్రూరముగనుండుటచే స్త్రీలకు బ్రహ్మచర్యమనగనే సంఘము కండ్లెఱ్ఱచేయగలదు. కాని సంఘాభివృద్ధికిది ముఖ్యావసరము

ముగింపు

ఇంకొక విషయమునుజెప్పి ముగించివైచెదను. తరతరములనుండియు భారతస్త్రీలు పాతివ్రత్యమున కెక్కుడ ప్రతిష్ఠగలిగించినారనియు, ఏమాత్రము స్వాతంత్ర్యము వచ్చినను వారు నైతికదుష్టలగుదురనియుమన వారియందొక సిద్ధభయము వ్యాపించియున్నది. కాని ఇన్ని విధములగు రక్షణలలో బానిసత్వములో స్త్రీలు పతివ్రతలుగనున్నారన అదివారి గొప్పతనమనుగాక పురుషుల నిర్బంధపాలనా నిశితమును చాటుచున్నది. కారాగృహమందలి ఖైది దొంగతనమును చేయలేదన్నచో అందుదాని ప్రతిష్ఠయేమున్నది? ఎప్పుడు స్త్రీ సర్వస్వతంత్రయై సమస్తహక్కులతోను ప్రకాశించుచు, సకలజీవరాసులతో సమానముగ గాలిని, వెలుతురునుఅనుభవించుచు జీవించునో, యెప్పుడు తనశీలమును తానుస్వయముగ రక్షించుకొనదగియుండునో అప్పుడెయామెకు నిజమైన ప్రతిష్ఠ లభింపగలదు. మరియు మనప్రాచీన స్త్రీలు పూజనీయలుగా నుండిరనిగాని వీరరుద్రమ ఝాన్సిరాణులవంటి వీరవనితలు మన దేశమునందు ఉద్భవించియుండిరని కాని మనమూరక గర్వించినయెడల లాభములేదు. కొంతవరకైనను వారిప్రతిష్ఠను మనము నిలుపనగినప్పుడే గర్వింపవలసియున్నది.

సోదరీమణులారా! ఇంతవరకు మీ యమూల్యమైన కాలమునంతయు వినియోగించి యోపికతో నాయుపన్యాసమును వినినందులకు మీకందరకును నాకృతజ్ఞతా నమస్కారములు.

మంచి జరద

దేఖ్నే మే నజర్ ఆతాహై కాలాజరద హైకే తిబ్బీ ఫుహూలోంసే నిరాలాజరద పాక్ జార్ గర్ ఫాయాలో అసిలియ్యత్ యఖీమష్కు. అంబర్ సేఫీ ఆలాహై పట్యాలజరద.

మిల్నేకాపతా

యం. డి. దత్తాత్రేయకంపెని సుల్తానుబజారు హైద్రాబాదు దక్కన్,

౧ తులా గు 0—1—0 ఫీ సేర్ రు 5—0—0

గ్రామఫోను మెషీనుల వ్యాపారులకును

వాటినుపయోగించు వారికిని

అపూర్వ తరుణము

రూ ౧-౫-౦ మొదలుకొని రూ ౫౦-౦-౦ లవరకు నీకుదొరకును.

జర్మనీలో చేయబడినవి. డబులస్ప్రింగు ఉపకరణములతో చేయబడినవి, హార్న్ నమూనా, సులభముగా ఒకచోటినుండి మరియొకచోటికి గొనిపోవ సాధ్యమైనవి. టేబిల్, క్యాబినెట్టునమూనాలు ఇంకను అనేకములు లభించును.

మా ఉచితమైన క్యాటలాగుకొఱకును రేట్లకొఱకును, యితరవివరములకొఱకును వ్రాయుడు:

సాగాలాల్ అండుకో

నవల్కారు బిల్డింగు

లోహారుచాల్

బొంబాయి ౨

ఏమి ఆశ్చర్యము

ఇంగ్లీషుభాష నూతనమైన పద్ధతితో త్వరగా నేర్పబడును. రెండుమాసములలో చిన్నకథలను తప్పులులేక వ్రాయుదురు. రెండుసంవత్సరములలోపల ఇంగ్లీషుచక్కగా మాట్లాడుటకును వ్రాయుటకును, చదువుటకును నేర్పబడును. నేర్చుకొనువారికి తెలుగువ్రాయను,చదువను కొద్దిగావచ్చియుండవలెను. తొమ్మిదిసంవత్సరములు గలిగినబాలురు బాలికలుకూడ నేర్చుకొనగలరు. ప్రొఫెసర్లు, వకీళ్లు, మాజిస్ట్రేట్లు మొదలగువారు యోగ్యతాపత్రికలు యిచ్చియున్నారు. తక్కిన విషయములకు క్రిందివారితో మాట్లాడవచ్చును. లేదా వారికి వ్రాయవచ్చును:—

ఎం. ఏ. దాసు.

నెం. ౬౫౮౦ ఇల్లు, ఇమాంబావిడి.

సికంద్రాబాదు (దక్కన్)

లకోటాప్రశ్నలు

పెట్టువేసిన కవరులోని ౫ ప్రశ్నలకు దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీలుకవరుసహా పంపుటకు రు ౧-౫-౦ సంపూర్ణఫలితం నెలలవారీ రు. ౧-౫-౦.

శ్రీసరస్వతీ జ్యోతిషాలయం

దేవాలయంవీధి, కాకినాడ

చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

GONO KILLER

కృత్రిమములు చూచి మోసపోకుడు. "కోడి" మార్కు గమనింపుడు.

గనోకిల్లర్ (రిజిష్టరు)

ఈ యౌషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనువలనను, వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము రోగసంకటములైనను మరెట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పక పనిచేయును. మూత్రము ధారాళముగా వెడలును. మూత్రముపోవునప్పుడు కలుగుమంట, తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. శగవ్యాధి(గనోకొకసు) వలన మూత్రము బొట్లుగావచ్చుట మేహరోగము వలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారము యొక్క చుట్టువుండు పొరయొక్కవాపు, మూత్రాశయము యొక్కవాపు, లేక మూత్రపిండముయొక్కవాపు, నరముల బలహీనత, మొదలగు వ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును. సీసాలు (సెంటు) పొట్లములు మూత్రవ్యాధులున్నవారికి దీనివలన కుదురును. ౫౦ మాత్రలుగల సీసా ఖరీదు రు ౨-౦-౦ వి. పి. చార్జిప్రత్యేకము

అడ్రసు:— డాక్టరు డి. యన్. జస్సాని గిర్గామువెనుక రోడ్డు, బొంబాయి ౪.

Agent.—D. J. PAREKH & Co, Station Road, Secderabunad